




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, డిసెంబరు 5, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-


# రేవంత్‌కే పట్టం!

**ఎల్లుండి ఉదయం టీ-సీఎంగా ప్రమాణ స్వీకారం**

**అదేరోజు పూర్తి స్థాయి మంత్రివర్గమూ ప్రమాణం**



**నేడు, రేపు మంచిరోజులు కాకపోవడంతో ఈ నిర్ణయం.. ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయం తీసుకున్న పరిశీలకులు**

**రేవంత్‌రెడ్డికి మద్దతు తెలిపిన మెజారిటీ ఎమ్మెల్యేలు!.. నిర్ణయాధికారాన్ని ఖర్గేకు అప్పగిస్తూ ఏకగ్రీవ తీర్మానం**

## ఢిల్లీకి ఏఐసీసీ పరిశీలకుల పయనం.. నేడు ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 4 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రిగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేరును పార్టీ అధిష్ఠానం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 7న ఉదయం 10 గంటలకు రాజ్‌భవన్‌లో ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. మంగళ, బుధవారాలు మంచిరోజులు కాకపోవడంతో 7న ఆయన ప్రమాణ స్వీకారం పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అదేరోజు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు సమాచారం. ప్రజాకర్షణ, టీపీసీసీ అధ్యక్షుడిగా పనితీరు ఆధారంగానే ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పేరును అధిష్ఠానం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. సీఎల్పీ నేత, ముఖ్యమంత్రి ఎంపిక ప్రక్రియలో భాగంగా కొత్తగా ఎన్నికైన 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సోమవారం ఓ హోటల్‌లో ఏఐసీసీ పరిశీలకులు డీకే శివకుమార్, మురళీధరన్, దీపాదాస్ మున్షీ, అజేయ్‌కుమార్, జార్జ్ సమావేశమయ్యారు. తొలుత కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు, సహకరించిన అధిష్ఠానం పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది. అనంతరం సీఎల్పీ నేతను నిర్ణయించే అధికారాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అప్పగిస్తూ తీర్మానాన్ని సీఎల్పీ సమావేశం ఆమోదించింది. ఈ తీర్మానాన్ని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ తదితరులు ప్రతిపాదించగా.. సభ్యులు ఆమోదించారు. అనంతరం సీఎంగా ఎవరిని నిర్ణయించాలన్న అంశంపై ప్రతి ఎమ్మెల్యేతో ఏఐసీసీ పరిశీలకులు ముఖాముఖి సమావేశమై అభిప్రాయాలు తీసుకున్నారు. అందరి అభిప్రాయాలనూ నోట్ చేసుకున్నారు. ఈ అభిప్రాయ సేకకరణలో మెజారిటీ ఎమ్మెల్యేలు రేవంత్‌రెడ్డిని సీఎంగా కోరుకున్నట్లు తెలిసింది. కాగా, సోమవారం సాయంత్రం బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో డీకే శివకుమార్ తదితరులు ఢిల్లీకి పయనమయ్యారు. మంగళవారం వారు మల్లికార్జున ఖర్గేను కలిసి ఎమ్మెల్యేల అభిప్రాయాలను వివరించనున్నారు. అనంతరం అధిష్ఠానం సీఎంపై నిర్ణయాన్ని ప్రకటించనుంది.



# ఏం జరుగుతుందో చూద్దాం

- ఓటమి తర్వాత కేసీఆర్ తొలిసారి ఇలా.. ఆసక్తికర వ్యాఖ్యలు
- వచ్చే నెల 16వ తేదీ దాకా మన ప్రభుత్వం కొనసాగేందుకు అవకాశం ఉంది
- కానీ, ప్రజల తీర్పుతో హుందాగా తప్పుకున్నాం.
- కొత్త ప్రభుత్వానికి సహకరిద్దాం..
- త్వరలో తెలంగాణ భవన్‌లో పార్టీ మీటింగ్ జరుపుదాం.
- అదే మీటింగ్‌లో బీఆర్ఎస్ శాసనసభ పక్ష నేతను ఎన్నుకుందాం

హైదరాబాద్:

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత తొలిసారి స్పందించారు. సోమవారం సాయంత్రం ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌజ్‌లో గెలిచిన ఎమ్మెల్యేతో ఆయన భేటీ అయ్యారు. ఈ భేటీలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "గెలిచిన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు. వచ్చే నెల 16వ తేదీ దాకా మన ప్రభుత్వం కొనసాగేందుకు అవకాశం ఉంది(తెలంగాణ అసెంబ్లీ కాలపరిమితి గడువు జనవరి 16వ తేదీ దాకా ఉంది). కానీ, ప్రజల తీర్పుతో హుందాగా తప్పుకున్నాం. కొత్త ప్రభుత్వానికి సహకరిద్దాం.. ఏం జరగుతుందో చూద్దాం" అని అన్నట్లు తెలుస్తోంది. అలాగే.. త్వరలో తెలంగాణ భవన్‌లో పార్టీ మీటింగ్ జరుపుదాం. ఎన్నికల ఫలితాలపై సమీక్ష చేద్దాం. అదే మీటింగ్‌లో బీఆర్ఎస్ శాసనసభ పక్ష నేతను ఎన్నుకుందాం అని ఆయన ఎమ్మెల్యేలతో అన్నారు. సీఎం కేసీఆర్‌ను కలిసిన వాళ్లలో నెగ్గిన ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలు, పలువురు సీనియర్లు ఉన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు -మిగతా3లో

# బీఆర్ఎస్‌ది ఘోర పరాజయమేనా?

- కాంగ్రెస్ పార్టీది ఘన విజయమేనా?
- ఇంతకాలం అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌ది ఘోర పరాజయమేనా?
- కాంగ్రెస్ ప్రభంజనం అయితే డెబ్బై నుంచి ఎనభై సీట్లవరకు సంపాదించి ఉండేది
- గత ఎన్నికలలో బీఆర్ఎస్ కు 88 సీట్లు వచ్చాయి.
- అప్పుడు అది పాజిటివ్ వేవ్ గా కనిపించింది
- భారతీయ జనతా పార్టీ తన గ్రాఫ్ పెంచుకుంటుందని ఊహించినట్లే జరిగింది. .



హైదరాబాద్

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీది ఘన విజయమేనా? ఇంతకాలం అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌ది ఘోర పరాజయమేనా?.. ఈ ఫలితాలు రాజకీయ పార్టీలకు ఎలాంటి సంకేతాలు ఇచ్చాయి? మొత్తం ఫలితాలను విశ్లేషిస్తే.. కాంగ్రెస్ పార్టీది పూర్తి స్థాయి వేవ్ కాదనే అర్ధం అవుతోంది. అలాగే బీఆర్ఎస్‌ది ఘోర పరాజయం కాదని తెలుస్తుంది. ఎంత కాదన్నా ఓటమి ఓటమే కాబట్టి దానికి ఎలాంటి మినహాయింపు ఉండదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది కేసీఆర్ ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతే కాని, కాంగ్రెస్ కు వచ్చిన పాజిటివ్ ఓటు -మిగతా3లో



## ప్రపంచంలోనే నాసా కంటే ఎక్కువ డేటా ట్రాన్స్‌ఫర్..!

- ఆప్టికల్‌ఫైబర్ ద్వారా సెకనుకు 22.9 పెటాబిట్‌ల డేటాను సరఫరాచేసి రికార్డు
- ప్రపంచంలోనే అత్యధిక ట్రాఫిక్ కలిగిన డేటాను ఇంటర్నెట్ ద్వారా సరఫరా
- ఇంటర్నెట్‌లోని మొత్తం ట్రాఫిక్‌ను సెకండ్ బై సెకండ్ 22 సార్లు ప్రసారం చేయవచ్చు
- నాసా కూడా కూడా సెకనుకు 46 టెరాబిట్‌ల డేటాను మాత్రమే ట్రాన్స్‌ఫర్ చేస్తోంది

## తాము అనుకున్న ఫలితాలు రాలేదు

- 'ఈ ఎన్నికల్లో పొరపాటు ఎక్కడ జరిగిందనేదానిపై జాతీయ నాయకత్వంతో సమీక్షించి లోపాలు సరిదిద్దుకుంటాం
- సమీక్షించుకున్న తర్వాత రాబోయే లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతాం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కంటే ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓటింగ్ శాతం బాగా పెరిగింది
- 'తెలంగాణలో కాంగ్రెస్ బొటాబొటీలో గెలిచింది.
- బీజేపీ ఓటుషేర్‌పై కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు !





## ఆలేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన బీర్ల ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలి

### "ఆత్మకూరు(ఎం) ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 04 : అధికారం ఉన్నా లేకపోయినా బీర్ల ఫౌండేషన్ సహకారంతో బడుగు బలహీనవర్గాలకు చేదోడు వాదోడుగా ఉంటూ, నియోజక వర్గ ప్రజలకు కరోనా కష్ట సమయాల్లో(ఆరోగ్య) స్థానికంగా అంబులన్స్ సర్వీస్ లను ఏర్పాటు చేసి నిత్యం ప్రజా సేవకు అంకితం అయిన బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజా నాయకుడు ఎవరి బెదిరింపులకు తలొగ్గకుండా పార్టీకి కట్టుబడి నియోజక వర్గ ప్రజల హృదయాలను గెలుచుకున్న ఆలేరు నియోజక వర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి అధిష్టానం ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, నల్గొండ శాసన సభ్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజ గోపాల్ రెడ్డిల ఆశీర్వాదంతో మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నాం అని యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ఓబీసీ అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్ కోరారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తాం

## ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

### "నియోజకవర్గ ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుంది

### "బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

### "నాయకులు, కార్యకర్తలు ఎవరూ బాధపడొద్దు, అధైర్య పడొద్దు

### "అన్నివేళలా అందుబాటులో ఉంటూ, అండగా ఉంటా

### "మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి"



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 04 :తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగింది. ప్రజా తీర్పును గౌరవిస్తామని ఆమె అన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజం అని తెలిపారు. అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగేలా చూస్తామని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు అభివందనం చేస్తున్నట్లు తెలిపారు. ఆలేరు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దని కోరారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖలలో అండగా ఉంటానని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు హామీ ఇచ్చారు.

## గజ్వేల్ నియోజకవర్గంలో గెలిచిన పార్టీకే

## అధికారంలోకి వస్తుందని సెంటిమెంట్ నీరుగారిందా

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 04 : గజ్వేల్ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆపార్టీదే ఆధికారం అన్న సెంటిమెంట్(ఒక నమ్మకం ఉంది)బలంగా ఉండిది.పరిశీలించినట్లైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాకలాలు 1957 సంవత్సరం నుంచి గజ్వేల్లో ఏ అభ్యర్థి గెలిచిన ఆ పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేవి.1957,1958,1962,1967,1972,1978 సంవత్సరాల్లో కాంగ్రెసు పార్టీ అభ్యర్థి గెలిచారు. కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయింది.1983,1985,1994, 1999 సంవత్సరాల్లో గజ్వేల్లో తెలుగుదేశం పార్టీ గెలిచింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది.2004,2009 సంవత్సరాల్లో గజ్వేల్లో కాంగ్రెసు పార్టీ గెలిచింది. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చింది.2014,2018 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర సమితి గెలిచింది. తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చింది. కానీ ఈసారి కూడా గజ్వేల్లో తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా మార్పు చెందిన తర్వాత వచ్చిన 2023 ఎలక్షన్లో గజ్వేల్లో భారత రాష్ట్ర సమితి గెలిచినాను అధికారంలోకి రాలేకపోయింది.2018 లో కేసీఆర్ గెలిచి ముఖ్యమంత్రి పిఠాన్నీ అధిష్టించినను డిసెంబర్ 2023 లో గజ్వేల్లో భారత రాష్ట్ర సమితి గెలిచిన(కేసీఆర్)ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించి సెంటిమెంట్ పనిచేయలేదు. ఇప్పుడు కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చింది. మరి సెంటిమెంట్ పనిచేసిందా!..

## బీసీ బిడ్డ బీర్ల ఐలయ్యకు మినిస్టర్ పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా

### సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్బీసీ బిడ్డ ఆలేరు నియోజకవర్గం బీర్ల ఐలయ్య యాదవ్ కి మినిస్టర్ పదవిని ఇవ్వాలని ఓబీసీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ ఓ ప్రకటన లో అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న వచ్చిన ఫలితాలలో ఆలేరు నియోజకవర్గం నుండి బీసీ బిడ్డగా బీర్ల ఐలయ్య యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి ఒక మినిస్టర్ పదవిని ఐలయ్య కి ఇవ్వాలని కోరారు...ఆయన పార్టీ కి అహర్నిశలు కష్టపడి పనిచేసడన్నారు.. చిన్న పదవులతో ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన వాడని పేర్కొన్నారు.. అలాంటి వ్యక్తిని గుర్తించి మినిస్టర్ పదవి ఇవ్వాలని ఢిల్లీ అధిష్టానాన్ని కోరుతున్నారు..



## గన్ మెన్ లను వెనక్కి పంపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,వార్తా మిర్రర్,డిసెంబర్04:ఉప్పల్ ఎమ్మెల్యేగా గెలిచిన బండారి లక్ష్మారెడ్డి కి రక్షణ కోసం పోలీస్ శాఖ ఇద్దరు గన్ మెన్ లను కేటాయించింది.తనకు గన్ మెన్ లను అవసరం లేదని,గత రెండు మాసాల క్రితం కూడా 2 ప్లస్ 2 గన్ మెన్ లను కేటాయిస్తే తిరస్కరించాలని తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గ పది కిలోమీటర్ల రేడియస్ లో ఉంటుందని నాకు గన్ మెన్ ల అవసరం పెద్దగా లేదని ప్రజలతో స్వేచ్ఛగా తిరగవచ్చనే ఉద్దేశంతోనే తిరస్కరించాలని అన్నారు.49 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించిన ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

## కెసిఆర్ కు ఆర్టీసీ కార్మికుల ఉసురు

## తగిలింది లికాంగ్రెస్ గెలుపులో ఆర్టీసీ కార్మికుల పాత్ర

కాప్రా,వార్తమిర్రర్,డిసెంబర్04:రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించటం పట్ల తమ హర్షం వ్యక్తం చేస్తూ కుషాయిగూడ డిపో వద్ద ఆర్టీసి కార్మికుల సంబురాలు జరుపుకున్నారు. రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి కార్మికులు అందరూ కాంగ్రెస్ గెలుపు కృషి చేశారన్నారు.మ్యానిఫెస్టోలో ఆర్టీసి కార్మికుల సమస్యలు ప్రస్తావించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు.కేసీఆర్ కు ఆర్టీసి కార్మికుల ఉసురు తగిలిందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు నరసింహ రావు,కే ఆర్ చారీ,సునీత,సుధ,యాకూబ్ రాజ్, భూమయ్య,రహీముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని పురస్కరించుకొని

## కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా సెలబ్రేషన్

## హైకోర్టు ఆవరణలో కేక్ కట్ చేసి

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పొన్నం అశోక్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా హైకోర్టు ఆవరణలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో న్యాయవాదుల సమక్షంలో కేక్ కట్ చేసి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ ను నమ్ముకుని కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టిన ప్రజలకు మంచే జరుగుతుందని తెలిపారు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందుతాయని మహిళల సంక్షేమానికి 500 కు గ్యాస్ సిలిండర్ ఆర్టిసి ఉచిత ప్రయాణం తో పాటు అనేక సంక్షేమాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తూ (6) గ్యారెంటీలను అమలు చేస్తుందని అన్నారు ఇచ్చిన ప్రతి మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు పొన్నం అశోక్ గౌడ్ రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలన పోయి నిజాయితీ గల ప్రజల పాలన వచ్చిందని తెలిపారు పొన్నం అశోక్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయవాదులు గిరిధర్ రావు రామచంద్ర రెడ్డి అనంతుల రవీందర్ రాపర్తి వెంకటేష్ గౌడ్ రమేష్ చంద్ర గౌడ్ బిక్షపతి గౌడ్ మహమ్మద్ ముంతాజ్ పాషా అనంత చారి జగన్ అరుణ్ కుమార్ తదితర న్యాయవాలు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దీప్తి పెళ్లిరోజు

## నా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన బైరి విజయ్

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 4 కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే విద్యావంతులు ప్రముఖ వైద్యులుగా విశిష్ట సేవలందించి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరి ఆధార అభిమానాలు అందుకొని మొదటి ప్రయత్నంలోనే శాసన సభ్యులుగా ఎన్నికైన. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ దీప్తి గార్ల పెళ్లి రోజు సందర్భంగా మరో శబరిమలై గా పేరొందిన కోరుట్ల అయ్యప్పస్వామి దేవాలయంలో సుమారు 600 మందికి పైగా అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన కోరుట్ల భార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బైరి విజయ్.మాట్లాడుతూ మన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దీప్తి గార్ల పెళ్లి రోజు సందర్భంగా కల్వకుంట్ల సంజయ్ గారి పై అభిమానం తో వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి కోరుట్ల నియోజక వర్గ ప్రజలకు సేవ చేయాలని అట్టి ప్రయత్నం లో భగవంతుని ఆశీర్వాదాలు ఉండాలని కోరుట్ల ప్రజలకు విద్యావంతులు అయిన కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్యే గా గెలవడం ఎంతో హర్షించదగిన విషయం అని ఈ సందర్బంగా పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అడ్వకేట్ గంద్ర ప్రవీణ్ రావు,అయ్యప్ప దేవాలయం శాశ్వత గౌరవాధ్యక్షులు చిద్రల నారాయణ గురు స్వామి, గంద్ర రాజేంద్ర రావు గురు స్వామి, దుబాయ్ శ్రీనివాస్ల స్వామి,నీలి శ్రీనివాస్ స్వామి, శ్రీపతి రమేష్ స్వామి, గ్యాద సాయి స్వామి,క్యాతం ప్రసాద్ స్వామి, మరియు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు

## మోచి సంఘం నూతన కార్యవర్గం

## ఎన్నిక కోశాధికారిగా కొండ్లెపు సాయి కృష్ణ



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 4.ఆదివారం కోరుట్ల మోచి సంఘం లో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం ఎన్నికలు చేయడం జరిగిందిఅధ్యక్షులుగా రాచర్ల నారాయణ, ఉపాధ్యక్షులుగా రాచర్ల రాజబాస్, ప్రధాన కార్యదర్శిగా కొండ్లెపు రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా కొండ్లెపు సాయి కృష్ణ,సహాయ కార్యదర్శిగా రమేష్ ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమాల్లో సర్వే సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మోచి సంఘం ఎలక్షన్లు దిగ్విజయంగా చేయడం జరిగింది





## మిర్యాలగూడ- తడకమళ్ల

## అక్కడక్కడ కంకర వేశారు , కానీ రోడ్డు నిర్మించలేదు

## మండల పరిషత్ సమావేశంలో సర్పంచ్ శ్రీనివాస్

మిర్యాలగూడ, డిసెంబర్ 4:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం తడకమళ్ల గ్రామం వరకు రోడ్డు అక్కడక్కడా కంకర వేశారని అసంపూర్తిగా ఉందని వెంటనే పూర్తి చేయాలని ఉట్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎం.శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో అధ్యక్షులు నూకల సరళ హనుమంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్కడక్కడా రోడ్డు కంకర వేసి ఉన్నందున దుమ్ము ధూళి వాహనదారుల కళ్ళలో పడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఆర్ అండ్ బి ఎఈ రాంబాబు వివరిస్తూ సుమారు 350 మీటర్ల మేర వేయని రోడ్డు ఉన్నదనీ త్వరలో వేస్తామన్నారు. త్వరలోసంబంధిత శాఖ అధికారులు ఎజెండాను చదివి వినిపించారు. అదేవిధంగా శ్రీనివాస్ నగర్ గ్రామంలో తాగు నీటి ఓవర్ హెడ్ టాంక్ నిర్మాణం పనులు పూర్తి చేయాలని సర్పంచ్ బి. వెంకటరమణ చౌదరీ అడగ్గా త్వరలో పూర్తి చేస్తామని ఆర్డబ్లుఎస్ ఎఈఈ మౌనిక తెలిపారు. సమావేశంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, ఆలగడప పిఎసిఎస్ చైర్మన్ శ్రీ రామకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచులు, డిప్యూటీ తహశీల్దార్ రఘు, ఎంపీఓ టీ.వీరారెడ్డి, ఎంఎఓ సరిత, వైద్యాధికారి డాక్టర్ ఎస్కే.నయీం, పశు వైద్యాధికారులు డాక్టర్ అనుదీప్, డాక్టర్ ఎన్.రమాదేవి, నీటిపారుదల శాఖ, పిఆర్ ఎఈఈలు మౌనిక, శ్రీనివాస్, విజయలక్ష్మి, సిహెచ్.ఆదినారాయణ, ఉమ, కార్యాలయ పర్యవేక్షకులు పి కరుణాకర్ రావు, ఎస్ఎ సిహెచ్. భరద్వాజ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈసి కళావతి, సెర్ఫ్ ఎపిఎం శేషయ్య, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## అయ్యప్ప భక్తులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 4రాయికల్ పట్టణంలో అభినవ శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప దీక్షపరులు భక్తులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలనిజగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్వెంకట నర్సయ్య కోరారు..రాయికల్ అయ్యప్ప ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు...శబరిమలకు రాయితీ ద్వారా బస్సులు అద్దెకు ఇస్తున్నామని వివరాలకు ..99592 25925 సంప్రదించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సింగనీ రమేష్, కల్లూరి నారాయణ స్వాములు కిశోర్ రావు, శ్రీనివాస్,రాజీవ్,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

## కెసిఆర్ నిరంకుశ, అవినీతి పాలనను

## ఓడించిన ఓటర్లకు అభినందనలు తెలిపిన నలగొండ టీజేఎస్



మిర్యాలగూడ ,డిసెంబర్ :- 4 ( వార్త మిర్రర్) నల్లగొండ శాసన సభ నుండి గెలుపొందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డికి తెలంగాణ జన సమితి నల్లగొండ జిల్లా కమిటీ అభినందనలు తెలియజేస్తుందని జిల్లా అధ్యక్షులుపన్నాల గోపాల్ రెడ్డి తెలిపినారు. జిల్లా కార్యాలయములో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో అమరుల త్యాగాల పునాదుల పై కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడింది కానీ కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనే కాకుండా ఉద్యమ ఆకాంక్షలు, ముఖ్యంగా 30 లక్షల నిరుద్యోగుల కుటుంబాల బతుకులను ఆగం చేశాడని అన్నారు. అందుకే కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేశామని అన్నారు. ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్ గెలుపు కోసం మేధావులందరినీ, సామాజిక తెలంగాణ వాదులను, ప్రజాస్వామ్య వాదులను, విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగులను, రిటైర్డ్ అధికారులను విద్యార్థులు, నిరుద్యోగుల ను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేశారు. తెలంగాణ పీపుల్స్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళి, వివిధ ప్రజా సంఘాల నాయకులు నల్లగొండలో జరిగిన వివిధ సదస్సులు సమావేశాలలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన వారందరికీ తెలంగాణ జన సమితి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాలోని ఆగిపోయిన నీటి ప్రాజెక్టులు శ్రీశైల సొరంగం. బ్రాహ్మణ వెల్లంల ఎత్తిపోతల పథకం ను వెంటనే పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు సాతిర్ యాదయ్య ,వై పాపిరెడ్డి, కార్యదర్శులు పులి పాపయ్య, క్రాంతి, కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేలను కలిసిన నాగారం మున్సిపల్ చైర్మన్

నాగారం,వార్తా మిర్రర్,డిసెంబర్04:మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలను నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కలిసి శు భాకాంక్షలు తెలిపారు.రెండు నియోజకవర్గాల్లో భారీ మెజారిటీతో గెలిపించిన నాయకులకు,కార్యకర్తలకు, ఓటర్లకు ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,పార్టీ ప్రెసిడెంట్ శ్రీధర్,కౌన్సిలర్స్,మాజీ వార్డ్ మెంబర్స్,కో ఆప్షన్ సభ్యులు ఆదాం షఫీ,గూడూరు ఆంజనేయులు గౌడ్,కౌకుట్ల వెంకట్ రెడ్డి,యువజన నాయకుడు రాహుల్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల తీర్పుతో రాష్ట్రానికి మేలు ప్రజల నమ్మకం గెలిచింది

## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీను,వేపూరి సుధీర్

నడిగూడెం, డిసెంబర్,04(వార్త మిర్రర్ )గడిచిన 10 సంవత్సరాల నుండి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేసీఆర్ నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడారని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను మండల కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు మండల కేంద్రంలో కోదాడలో ఉత్తమ్ పద్మావతి,హుజూర్ నగర్ లో ఉత్తమ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా బాణాసంచా కాల్చి సోనియా గాంధీ ఉత్తమ్ కుమార్ రెడ్డి పద్మావతి గార్ల చిత్రపటాల కు పాలాభిషేకం చేసి,మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీని ఆదరించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ పైన మరింత బాధ్యత పెరిగిందని ప్రజాస్వామ్యాన్ని గౌరవించి ప్రజలు కోరుకునే విధంగా, పరిపాలన అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ విజయం ప్రజా విజయమని సోనియా గాంధీ కి ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్టు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోళ్ల నర్సిరెడ్డి ఎలక వెంకటరెడ్డి,రామిరెడ్డి, పల్లపు శ్రీను, మహేందర్,నరసయ్య,నాగరాజు, విజయ్, శ్రీరామ్, శ్రీకాంత్, శ్రీరామ్, వంశీ, నాగరాజు, దినేష్, సాయి,రియాజ్, శివ,కృష్ణ భూపాల్,గోపాల్,శ్రీను,ఉప్పలి పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కి ఎంపికైన భూపతిపూర్ క్రీడాకారుడు రెండు విభాగాల్లో మొదటి స్థానం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 4రాయికల్ మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సమీర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ విభాగంలో ట్రిపుల్ జంప్ లో మొదటి స్థానం, హై జంప్ లో మొదటి స్థానాన్ని సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని వ్యాయామ ఉపాధ్యాయుడు బందెల శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన సమీర్ ను, వ్యాయామ ఉపాధ్యాయుడు బందెల శ్రీనివాస్ లను పాఠశాల యాజమన్య కమిటీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు వెంకట రమణి, సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,ఉపాధ్యాయులు అభినందించారు.



# మూడు రాష్ట్రాల్లో బిజెపి ప్రభంజనం కిష్టంపేటలో సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 4బిజెపి మూడు రాష్ట్రాల్లో అద్భుతమైన ఫలితాలను సాధించి ప్రభుత్వాన్ని ఏర్పరచినందుకుగాను రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో బిజెపి నాయకులు బాణసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అలాగే కిష్టంపేట గ్రామంలో మందుకు డబ్బుకు లొంగకుండా స్వచ్ఛందంగా 313 మంది ఓటర్లు బిజెపికి ఓటు వేశారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు, నైతికంగా బిజెపి విజయం సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆడేపు సురేష్, ఆవుల రాజశేఖర్ వేములవాడ మహేశ్, గాజంగి విష్ణువర్ధన్, నల్లాల మల్లేష్, సిరిపురం సురేష్, మ్యాకల శ్రీనివాస్, భోగ కృష్ణ హరి, చల్ల నారాయణ గౌడ్,ఆడెపు మధుకృష్ణ, ముల్క విజయేంద్ర ప్రసాద్, చల్ల వంశీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మేడ్చల్ ఎమ్మెల్యేను సన్మానించిన నాగారం నాయకులు

నాగారం,వార్తా మిర్రర్,డిసెంబర్04:తెలంగాణా రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి అఖండ విజయం సాధించిన సందర్బంగా ఎమ్మెల్యే నివాసంలో కలిసి పూల మొక్క అందజేసి శాలువాతో మా నుంచి అభినందనలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ కోమీరెల్లి అనిత సుధాకర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు పైళ్ల మల్లారెడ్డి,చెండి శ్రీనివాస్,కమ్మంపాటి యాకయ్య,ఉచిడి అంజన్ రెడ్డి,సారా బాలరాజ్,శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం అభ్యర్థి రేవంత్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుజ్జుల మహేష్

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 4రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీ సాధించడంలో కీలక పాత్ర పోషించిన సీఎం అభ్యర్థి ఎనుముల రేవంత్ రెడ్డిని గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుజ్జుల మహేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశాడు. అనంతరం రేవంత్ రెడ్డి నీ పూలమాల శాలువాలతో సన్మానించాడు. ఈ సందర్భంగా కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలుపుకు నిరంతరం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

# మీ ఆడబిడ్డ గా మీతో వెన్నంటి ఉంటా బిజెపి నాయకురాలు డా.భోగ శ్రావణి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 4మూడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా బిజెపి కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచి నందుకు ముందుగా సంజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా జీవన్ రెడ్డి కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూన్నాం.ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ..జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరికీ నా నమస్కారాలు అదేవిధంగా ధన్యవాదాలు మీ అందరి తీర్పును మీ ఆడబిడ్డగా నేను శిరసార వహిస్తాను.ఒకరు గెలిచి ఓడారు మరొకరు ఓడి గెలిచారు కానీ నేను 42 వేల పైచిలుకు మంది నన్ను ఆశీర్వదించారు నా నుంచి ఏమి ఆశించకుండా స్వచ్ఛందంగా ఆడబిడ్డ కోసమని కదలి వచ్చారు వారందరికీ కూడా పేరుపేరునా పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. మీ అందరి కోసం కూడా నేను ఎప్పుడు నిలబడతాను మీ వైపుగా నా గొంతు ఎత్తుతాను. ఈ ప్రశ్నించే గొంతుక ఎప్పుడు కూడా మూగబోదు ఎప్పుడు కూడా మీ అందరి కోసం ఆరాటపడుతూనే ఉంటాను. నేను ఒంటరిగా పోరాటం చేశాను, ఒంటరిగా నిలబడ్డాను. ఒకవైపు 40 సంవత్సరాలు రాజకీయ జీవితం ఉన్నటువంటి నాయకులు ఒకవైపు, మరొకవైపు గతంలో జగిత్యాల నియోజకవర్గం లో ఎంత మంది పెద్ద మనుషులందరూ వివిధ పదవుల్లో ఉన్నావారందరూ ఒకవైపు కదలివచ్చి పనిచేశారు మరియు వందల కోట్ల రూపాయలు, మద్యం ఏరులై పారింది, కానీ ఆత్మగౌరవంతో నిజాయితీ గా ఒక రూపాయి కూడా పంచకుండా ఒక్కదాన్ని నేను పని చేశాను నా తరపున వేలమంది బిజెపి కార్యకర్తలు అందరు కూడా నాతోపాటు అడుగులో అడుగు వేశారు వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ప్రజలందరూ కూడా నా కోసం తరలివచ్చారు వేల మంది నన్ను నమ్మారు ఒక్కరోజున మూడు నాలుగు వేలు లేనటువంటి బిజెపి పార్టీలో ఈరోజు 42,000 మంది బిజెపిని ఆదరించారు ఆశీర్వదించారు. ఇన్ని ఓట్లు వచ్చాయంటే నైతికంగా మేముగెలిచినట్టే అని అనుకుంటున్నాం.ఏమి ఆశించకుండా బిజెపిని నమ్మి ఈ ఆడబిడ్డ భోగ శ్రావణిని ప్రజలందరూ కూడా నా తరపున వచ్చారు తప్పకుండా వాళ్ల కోసం మేము పోరాడుతాం, వాళ్లకోసం మేము కొట్లాడుతాం, ఎప్పుడు కూడా వాళ్ళ కోసం నేను పనిచేయడానికి ఎప్పుడు కూడా సిద్ధంగా ఉంటాను. కాషాయ జెండాను వదిలేయలేదు కాషాయ దళం ప్రజలందరి కోసం కదులుతూనే ఉంటుంది భరోసా ఇస్తూ ఉంటుంది. గెలిచినటువంటి పెద్దలను కోరుతున్నాను మీరు ఒకటే ఆలోచిస్తున్నాను మీరు గెలిచారు అని అనుకుంటున్నారు కానీ, లక్షమంది ఏదైతే కాంగ్రెస్ కు, బి ఆర్ఎస్ కి ఓట్లు వేశారో ఆ లక్ష మంది మీ మీద నమ్మకం లేకుండా ఉన్నారు. మిమ్మల్ని నమ్మి కొంతమంది ఉన్నారు కావచ్చు, కానీ అందరిని కలుపుకొని పనిచేసేటువంటి బాధ్యత, గ్రామాల బాధ్యత, పట్టణాల బాధ్యత మీ మీద ఉంది. ప్రజలందరి సంక్షేమం చూసుకున్నటువంటి అవసరం ఉంది. ఇప్పటికైనా బాధ్యతతో పని చేయండి.



# బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో మెట్టుగూడలో సంబరాలు చేసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 4... సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ అభివృద్ధి సంక్షేమం దిశగా చేపట్టిన కార్యక్రమాలతోనే ఆయనను 45,240 భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారని వారందరికీ కృతజ్ఞతలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. భారీ మెజార్టీతో పద్మారావు గౌడ్ గెలుపొందిన సందర్భంగా మెట్టుగుడ చౌరస్తా స్కైలాబ్ హోటల్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు స్వీట్లు పంచుకొని పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో బిజీగా ఉండే పద్మారావు గౌడ్ ను ప్రజలు ముచ్చటగా మూడోసారి ఆశీర్వదించిన వారందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ, నాయకులు ప్రకాష్, లడ్డు, సరోజా, పోచక్క తో పాటు సీనియర్ మహిళలు నాయకులు పాల్గొన్నారు.



# సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందిన పద్మారావు గౌడ్ కు అభినందనలు తెలిపిన డిప్యూటీ మేయర్ దంపతులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 4 ...సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన తీగుల్ల పద్మారావు గౌడ్ ను ఆయన నివాసం వద్ద బీఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.అదేవిధంగా గ్రేటర్ పరిధిలో గెలుపొందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు డిప్యూటీ మేయర్ శుభాకాంక్షలు తెలిపారు.



# గెలుపైన ఓటమైనా మీతోనే నా ప్రయాణం

## నియోజకవర్గం ప్రజలకు రుణపడి ఉంటా

## మీకు ఆపద వస్తే అండగా ఉంటా మల్లారెడ్డి గెలుపు గెలుపే కాదు

## డబ్బు మద్యం అధికార అహం మేడ్చల్ తో నెగ్గింది

ఘట్కేసర్,వార్త మిర్రర్,డిసెంబర్04:మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి అధిష్టానం తనపై నమ్మకంతో టికెట్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నన్ను ప్రేమించి దీవించిన మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపారు.నా వెంట నడిచిన నా కార్యకర్తల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని,బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి నియోజకవర్గం లో మద్యం,డబ్బులు విపరీతంగా పంచిపెట్టి నెగ్గారని మల్లారెడ్డి గెలుపు గెలుపే కాదని విమర్శించారు.తనకు టికెట్టు రావడం ఆలస్యం అయినందున ప్రతి ఒక్కరిని కలవలేకపోయానని అయినా కూడా ప్రతి ఒక్కరూ ఆదరించి 50 వేలకు పైగా ఓట్లు వేసి నీతి నిజాయితీ ధర్మం వైపు నిలబడ్డ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు.ఈ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా తీర్పును గౌరవిస్తున్నాను: భీమ్ భరత్



చేవెళ్ల: డిసెంబర్ 04: (వార్త మిర్రర్ న్యూస్): ఎన్నికలలో గెలుపోటములు సహజమని, ప్రజా తీర్పును గౌరవిస్తూ నిరంతరం ప్రజల సేవలోనే ఉంటానని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ అభ్యర్థి పామెన భీమ్ భరత్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై, తనపై నమ్మకం ఉంచి 74 వేల 981 ఓట్లు వేసి నన్ను ఆశీర్వదించిన నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజానీకానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. నా వెంట నడిచిన ప్రజానీకానికి, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో భవిష్యత్తులోపార్టీని మరింత చేయడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని కాంగ్రెస్ నేత భీమ్ భరత్ అన్నారు.



# చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యకు అభినందనల వెల్లువ

శంకర్‌పల్లి: డిసెంబర్ 04: ( వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాలె యాదయ్య ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా సోమవారం శంకర్‌పల్లి నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు నాయకులంతా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, జెడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు గోపాల్, కౌన్సిలర్లు అశోక్, శ్రీనాథ్ గౌడ్, రాధా బాలకృష్ణ, శ్వేతా పాండురంగారెడ్డి, సంతోష్ రాథోడ్, లక్ష్మమ్మ రాంరెడ్డి, గోపాల్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు గోవర్ధన్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, విజయ్, ఉపేందర్ రెడ్డి, మహేష్ ఉన్నారు.




# అత్యాచారం కేసులో వ్యక్తికి 20 సంవత్సరాల జైలు 25 వేల జరిమానా

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 4ఇబ్రహీంపట్నం ఏసీపి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. మహిళలను, బాలికలను అసభ్యంగా ప్రవర్తించి వేధించిన వారికి కఠిన శిక్షలు తప్పవని ఇబ్రహీంపట్నం ఏసిపి కె. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో ఓవ్యక్తికి 20 సంవత్సరాల జైలు 25 వేల జరిమాన కోర్టు విధించడం జరిగిందన్నారు. 2017వ సంవత్సరంలో మంచాల మండలం దాత్ పల్లి గ్రామానికి చెందిన సభావత్ అంజిత్ కుమార్ అలియాస్ అంజు తండ్రి రంగయ్య వయస్సు: 28 సంలు వృత్తి ఆటో డ్రైవర్ గత 6 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలికను ప్రేమించినట్లు నటించి, ఆమెకు మాయ మాటలు చెప్పి అత్యాచారం చేసాడు. ఆ విషయం లో 2017 సంవత్సరం లో అతనిపై కేసు నమోదు చేసి మంచాల ఇన్స్పెక్టర్ గంగారాం కేసు నమోదు చేసి చార్జ్ షీట్ ఫైల్ చేయగా, 4 వతేదీ సోమవారం నాడు స్పెషల్ సెషన్స్ ఎల్బీనగర్ కోర్టు జడ్జి ఫోక్సో ఆక్ట్ కింద నేరం రుజువైనందున 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 25వేల రూపాయల జరీమాన విధించడం జరిగింది. బాధితురాలికి 10 లక్షల పరిహారం ప్రభుత్వం మంజూరు చేసినదని అన్నారు. ఈ కేసులో నిందితుడికి కఠిన కారాగార శిక్ష పడడానికి కృషి చేసిన ఎస్ ఐ గంగారం, ఎపిపి బి.సునీత, కోర్ట్ డ్యూటి ఆఫీసర్ యు. రాజేశ్వరి లను రాచకొండ కమీషనర్ డి.ఎస్ చౌహాన్, (ఐపీఎస్) అబినందించి రివార్డు ఇవ్వనున్నారని తెలిపారు. మైనరు భాలికలను వేదింపులకు గురిచేసిన వారికి శిక్ష తప్పదని, ఆడవారిని, అందులో మైనర్ల పట్ల మర్యాదగా వుండగలరని ఎ సిపి శ్రీనివాసరావు తెలిపారు



## కెసిఆర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్04:మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఎర్రవెల్లిలో ఫామ్ హౌస్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బండారి లక్ష్మారెడ్డి వెంట ఉప్పల్ బిఆర్ఎస్ ఎన్నికల ఇంఛార్జి రావుల శ్రీధర్ రెడ్డి ఉన్నారు. అంతకుముందు తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కల్వకుంట్ల తారక రామారావు ని మర్యాద పూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.



## 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నా కాంగ్రెస్ నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీలో కనకదుర్గమ్మ గుడి వద్ద మొక్కు తీర్చుకోబడింది. నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కొరకు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న గొడుగు అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,పోకల దేవదాస్,చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్,కౌన్సిలర్ కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి,మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్దుల పూరి కృష్ణ, కర్నాటి లింగస్వామి,ఏర్పుల పరమేష్,జిట్టాభిక్షం, కోసనం అశోక్,బొబ్బల రాంరెడ్డి,జిట్ట చంద్రకాంత్,నల్ల అశోక్ , జిట్టా సైదులు,నూనె శ్రీనివాస్,పాల శివ, మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## దశదిన కార్యక్రమంలో పాల్గొన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి.పారిజాత నర్సింహ గౌడ్

చిట్యాల వార్తా మిర్రర్:వెలిమినేడు గ్రామంలోని 04వ వార్డు కి చెందిన చిరగొని బక్కమ్మ మరణించగా దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి , కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి.పారిజాత నర్సింహ గౌడ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సత్తిరెడ్డి సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ కార్యదర్శి చిరగొని శ్రీశైలం. అంతటి రాజు కాటం సత్తయ్య పబ్బు గిరి ప్రసాద్ మేడబోయిన సత్తయ్య ఆకుల నాగేష్ ఆరూరి నరసింహ చిరగోని గణేష్ దొండ యాదయ్య చిరగోని నరసింహ కూరాకుల సురేష్ గోలి నరేష్ శివ వివేక్ బైకాని.స్వామి తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసి ని గెలిపించండి

మందమర్రి డిసెంబర్ 4: వార్త మిర్రర్ ఈ నెల 27న జరుగనున్న సింగరేణి సంస్థ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మిక హక్కులను కాపాడి, పోరాడే సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసి)ని కార్మిక వర్గం ఆదరించి గెలిపించాలని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు కోరారు. సోమవారం ఏరియాలోని వర్క్ షాప్ లో యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వందేళ్ళ చరిత్ర గల ఏఐటీయూసి సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సాధించి, నిలిచిన సంఘమని కొనియాడారు. ఏఐటీయూసిని గెలిపించుకుని, కార్మిక హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుబంధంగా ఉన్న సంఘాలు సింగరేణి లో గుర్తింపు సంఘంగా ఉండటం వల్ల కార్మికుల ఇబ్బంది కలుగుతుందని, పోరాడే ఎర్రజెండా సంఘమైన ఏఐటీయూసి గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పెద్దపల్లి బానయ్య, కన్నం వేణు, టేకుమట్ల తిరుపతి, పారిపెల్లి రాజేశం, మస్క భూమయ్య, జెట్టి మల్లయ్య, ఈర్ల సర్జన్, పొన్నం శ్రీనివాస్, పత్తి తిరుపతి, బైరి పోశాలు పాల్గొన్నారు.



## మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన వ్యాపారస్తుడు బచ్చు మనిధర్

శంకర్‌పల్లి: డిసెంబర్ 04: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం మహిక సిల్వర్ జువెలర్స్ షాపు యజమాని బచ్చు మనీధర్ ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ఆలయ పురోహితులు సాయి శివ, ప్రమోద్ ఆధ్వర్యంలో అభిషేకం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బచ్చు మనిధర్ ఆయన తల్లిదండ్రులు శివాని, శ్రీధర్ ల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సదానందం గౌడ్ బచ్చు మనీధర్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. బచ్చు మనిధర్ మాట్లాడుతూ మరకత శివాలయంలో స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందని, ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శించుకోవాలని పిలుపునిచ్చారు

## దక్షిణాదిలో మాదిగలను రాజకీయ శక్తిగా మారుస్తాం ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 4.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగల రిజర్వేషన్ వర్గీకరణ సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని, అందుకు కమిటీ వేస్తున్నామని చెప్పినప్పటికీ తెలంగాణలో ఒక్క రిజర్వుడు సీటు బిజెపి గెలవలేదని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ఆరోపించారు. బిజెపి గెలవక పోవడానికి ప్రధాన కారణం గత 30 సంవత్సరాలుగా మాదిగలను మోసం చేస్తున్న మందకృష్ణ మాదిగ కారణమే అన్నారు. అంతేకాకుండా మాదిగ కులాల్లో 90% క్రైస్తవులేనని మతం మారిన దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు ఇవ్వమని సుప్రీంకోర్టుకు తెలిపిన బిజెపికి మతం మారిన మాదిగ క్రైస్తవులకు రిజర్వేషన్ల వర్గీకరణ చేస్తామంటే ఎలా నమ్మి ఓటేస్తారని దక్షిణ భారత రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్, టీఎస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ తెలంగాణ ఇన్చార్జ్ మాతంగి ఓదెలు మాదిగ మాదిగ, మేధావుల ఫోరం జనరల్ సెక్రెటరీ ప్రొఫెసర్ నతనియల్, డాక్టర్ నరసింహ నాయుడు ఆరోపించారు. మాదిగ సంఘాల నాయకులతో ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ కలిసి సోమవారం తార్నాకలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగపరంగా రాజకీయాల పరంగా సాధ్యము గాని భారత రాజ్యాంగ అధికరణ 341 ను సవరించాలంటే 2 తర్డ్ మెజారిటీ పార్లమెంటులో రాజ్యసభలో ఉండాలని 50 శాతం రాష్ట్రాల్లో అసెంబ్లీ తీర్మానం జరగాలని ఇది ప్రస్తుత సంపూర్ణ మెజార్టీ ఉన్న బిజెపి ప్రభుత్వానికి కూడా సాధ్యం కాదన్నారు. అలాగే పార్లమెంటులో 108 ఎస్సీ ఎంపీల్లో వందమంది వర్గీకరణకు వ్యతిరేకమని ఏ పార్టీ అధికారంలో ఉన్న తన షెడ్యూలు కులాల మెజారిటీ ఎంపీలు వ్యతిరేకిస్తే వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ఎలా ఆమోదిస్తుందని వారు ప్రశ్నించారు. భారత రాజ్యాంగము అధికరణ 371 డి ప్రకారము ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో జోనల్ సిస్టం ద్వారా విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల పంపిణీ జరుగుతున్నదని అందులోనే వర్గీకరణ అంశాన్ని చేర్చితే రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించడం ద్వారా శాశ్వతంగా ఈ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. జమ్మూ కాశ్మీర్ లాంటి అంతర్జాతీయ సమస్యను వెరీ సింపుల్ గా భారత రాజ్యాంగం 370 అధికరణను ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా రద్దుచేసి పరిష్కరించిన బిజెపి ప్రభుత్వం గత 30 ఏళ్లుగా వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని చెప్పి ఎందుకు పరిష్కరించలేదన్నారు. చివరి 10 ఏళ్లు అధికారంలో ఉన్నా కూడా ఏ ఒక్క రోజు



వర్గీకరణ అంశాన్ని పార్లమెంట్లో చర్చించకుండా శీతాకాల సమావేశాల్లో కూడా వర్గీకరణ అంశాన్ని పరిష్కరిస్తామని చెప్పకుండా తెలంగాణ ఓట్ల కోసం మాదిగలంతా బిజెపికి ఓట్లు వేయాలని మందకృష్ణ చెపితే ఒక్క సీటు కూడా రిజర్వ్ స్థానాల్లో రాలేదన్నారు. దక్షిణ భారతదేశంలో కూడా ఇదే జరుగుతుందని వారు స్పష్టం చేశారు. అగ్రవర్ణాలు క్రైస్తవులుగా మారితే అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు వర్తిస్తున్నాయని బీసీలు క్రైస్తవులుగా మారితే ఓబీసీ రిజర్వేషన్ రద్దు కావడం లేదని చివరికి ఆదివాసీలుగా క్రైస్తవ మతం తీసుకున్న వారి రిజర్వేషన్లకు డోకా లేదని దళితులు క్రైస్తవ మతం మారితే రిజర్వేషన్లు ఎందుకు రద్దు చేస్తున్నారని ఇది అంటరానితనాన్ని పాటించడం కాదా అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ గత 75 సంవత్సరాలుగా మాదిగలను మోసం చేసినట్లే బిజెపి కూడా మోసం చేస్తున్నదని అందుకే దక్షిణ భారతదేశంలో మూడు కోట్లు ఉన్న మాదిగలను తమ సొంత రాజకీయ శక్తిగా మార్చడమే మా లక్ష్యం అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణాదిలోని 130 ఎంపీ స్థానాల్లో మాదిగలను నిలబెడతామన్నారు. రానున్న ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో 175 ఎమ్మెల్యే స్థానాల్లో మాదిగలను పోటీ చేపిస్తామని డిసెంబర్ 6వ తేదీన ఈ అంశాలను చర్చించటానికి అన్ని మాదిగ గ్రూపులతో కలిసి విజయవాడ ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.భవిష్యత్ కార్యాచరణను అందులో చర్చించి నిర్ణయిస్తామని వారు తెలిపారు.

## ప్రజల తీర్పును గౌరవించాలి.! ప్రజలు మార్పు కోరినప్పుడు ప్రజా పాలనకు అవకాశం ఇవ్వాలి

### స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ పార్టీగా రాష్ట్రం సాధించిన నాయకుడిగా ప్రజలు పది సంవత్సరాలు అవకాశం ఇచ్చారు.! కెసిఆర్ 10 సంవత్సరాల పాలన లో ప్రజలు ఇబ్బందులు పడ్డారేమో ప్రజల్లో మార్పు రావాలని కోరుకున్నారు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని బలమైన నిర్ణయం ప్రజల్లో ఉండి నేడు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు దాంట్లో తప్పు లేదు ప్రజలు మార్పు కోరినప్పుడు ప్రతి ఒక్కరూ గౌరవించాలి కాంగ్రెస్ పాలనలో కూడా అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు అనుభవించాలి రాష్ట్ర అభివృద్ధిని ప్రజలు గమనించాలి అని అన్నారు స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలను నెరవేరుస్తుందని ప్రజలు నమ్మాలి! అని అన్నారు మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఉచిత బస్సు సౌకర్యం 500 గ్యాస్ సిలిండర్ ఇలాంటివి ఎన్నో ఉన్నాయని కౌలు రైతులకు కూడా రైతుబంధు అందజేస్తున్న ప్రభుత్వం అని "విద్య "ఉపాధి "ఉద్యోగం కై కాంగ్రెస్ పార్టీ నమ్మకమైన హామీలను ఇచ్చిందని తెలిపారు రాపర్తి సురేష్ గౌడ్ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న గెలిచిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇచ్చిన ప్రజల తీర్పును ఏ పార్టీ ప్రజా ప్రతినిధి అయిన గౌరవించాలని తెలిపారు స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్





## సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సమరం ఈనెల 27న ఎన్నికలు


SCHEDULE OF ELECTION

మందమర్రి డిసెంబర్ 4: వార్త మిర్రర్ సింగరేణిలో మరో ఎన్నికల సమరం ప్రారంభమైంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఈనెల 27న సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్నాయి.సింగరేణి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ సిఎల్సి(సి) డి శ్రీనివాసులు సోమవారం హైదరాబాద్ రీజనల్ లేబర్ కమీషనర్ కార్యాలయంలో సింగరేణి యాజమాన్యం తోపాటు సింగరేణిలో రిజిస్టర్ అయిన 13 కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గతంలో నామినేషన్లు వేసిన కార్మిక సంఘాలకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను అందజేశారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 6 లోపు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తెలిపాలని, అభ్యంతరాలపై డిసెంబర్ 7 వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిర్ణయం తీసుకొని, అనంతరం డిసెంబర్ 8న పూర్తిస్థాయి ఎన్నికల జాబితాను విడుదల చేస్తుందని, డిసెంబర్ 27న ఎన్నికల ఉదయం 7గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు ఎన్నికలు నిర్వహించి, అదే రోజు సాయంత్రం 7 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని షెడ్యూల్ ను విడుదల చేసింది. అదేవిధంగా గతంలోనే నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలించడంతోపాటు గుర్తులు సైతం కేటాయించడం జరిగిందని,వాటినే పరిగణనలోకి తీసుకొని ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల షెడ్యూల్లో అధికారులు స్పష్టం చేశారు..దీంతో డిసెంబర్ 27న సింగరేణిలో ఎన్నికల సమరానికి సింగరేణి కార్మిక సంఘాలు సిద్ధం అయ్యాయి.సింగరేణిలో 2017లో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించగా సింగరేణి వ్యాప్తంగా భూపాలపల్లి, మందమర్రి ఏరియాలు మినహా అన్ని ఏరియాలలో బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘమైన టిబిజికేఎస్ గెలుపొంది గుర్తింపు కార్మిక సంఘంగా, భూపాలపల్లి, మందమర్రి ఏరియాలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) విజయం సాధించి, ప్రాతినిధ్య సంఘంగా నిలిచింది.



## శ్రీ శ్రీ శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయలో అన్నదాన కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ డిసెంబర్ 04చౌటుప్పల శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో డాక్టర్ సుమన్ కళ్యాణ్ జ్యోతి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రభు గారు మాట్లాడుతూ చౌటుప్పల అయ్యప్ప స్వామి పూజలు మాలాధారణ చేయడం నా పూర్వజన్మ పుణ్యంగా భావిస్తున్నాను అయ్యప్ప దీక్ష అంటే కఠినదీక్ష ఏకభుక్తం చేస్తూ స్వామి నామస్మరణం అనునిత్యం పాటించాలి. కార్తీక మాసం హిందువులకు పవిత్ర మాసం ఈ మాసంలో దురు అలవాట్లకు దూరంగా ఉండాలి మనసుని నిగ్రహంగా ఉంచుకొని ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం కమిటి అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి,అయ్యప్ప దేవాలయం మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి, తూర్పాటి శంకర్ గురుస్వామి, దాచేపల్లి ప్రకాష్ గుప్తా, ముగుదాల రమేష్,చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, అంతటి రాము,డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ అలివేలు, డాక్టర్ సుభాషిని,తిరన్ దాసు జగన్నాథం, బొడ్డుపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు



## ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ కుమార్తె వివాహంలో లయన్ కె.వి రమేష్ రాజు

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 4ఇబ్రహీంపట్నం మునిసిపల్ కమీషనర్ రవీందర్ సాగర్ కుమార్తె సృజన వివాహ న రిసెప్షన్ కు హాజరైన లయన్స్ క్లబ్ కె.వి రమేష్ రాజు. దంపతులను గజమాల తో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్వాన్ మున్సిపల్ కమీషనర్ యూసుఫ్ ఖాన్ హాజరు అయ్యారు.



## తన బిడ్డ లాగా ఆదరించినందుకు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్ పల్లి, వార్త మిర్రర్ డిసెంబర్ 04:కోరుట్ల నియోజకవర్గ ప్రజలు తనను సొంత బిడ్డలా ఆదరించి గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ప్రజలు తనను మంచి మెజారిటీతో గెలిపించారని తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయనని అన్నారు. ధర్మపురి అరవింద్ తన కుటుంబం పై అనేక ఆరోపణలు చేశారని ఆయన ఆరోపణల వలన తన కుటుంబం చాలా బాధ పడిందని రాజకీయాల్లో రాజకీయాల గురించి మాట్లాడేలి తప్ప ఎవరి వ్యక్తిగత జీవితాన్ని విమర్శించవద్దని అరవింద్ హితవు పలికరు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతూనని అన్నారు. ప్రాణం ఉన్నంతవరకు బిఆర్ఎస్ పార్టీని వదిలే ప్రసిక్తే లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చవంతవరకు తమ నాయకుడు కేసీఆర్ తో కలిసి పోరాడుతామన్నారు. కోరుట్ల నియోజకవర్గానికి రావాల్సిన నిధులు తీసుకువచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు పాల్గొన్నారు



# రేవంత్ రెడ్డి ని కలిసిన జువ్వాడి సోదరులు

మెట్ పల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 04 :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వని ఏర్పాటు చేయడం లో తీవ్రంగా కష్ట పడ్డ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాబోయే రేవంత్ రెడ్డి ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి శేఖర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలో మెజార్టీ అసెంబ్లీ స్థానాలను సాధించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతున్న సందర్భంగా రేవంత్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు



# రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ డిసెంబర్ 04 మునుగోడు నియోజకవర్గం ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు. చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆపదలో ఉన్నా అంటే నేనున్నా అని సాయం చేసే వ్యక్తి అటువంటి వ్యక్తికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తే నియోజకవర్గానికి అభివృద్ధికి దోహదపడతారని ఇప్పుడు జరుగుతున్నా సీఎల్పీ మీటింగ్ లో రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు.మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రామాలయం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 108 కొబ్బరికాయలు కొట్టి స్వీట్లు పంచుకొని ఘనంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఉబ్బు వరమ్మా వెంకటయ్య, అంతటి విజయలక్ష్మి బాలరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు, సందగల్ల విజయ సతీష్, కామిశెట్టి శైలజ భాస్కర్, కాంగ్రెస్ నాయకులు బొబ్బిళ్ళ మురళి, ముగుదాల రమేష్, మరియు మహిళలు,కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం సంతోషదాయకం

## యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లాద కోఆర్డినేటర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మక్తాల నరసింహ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ డిసెంబర్ 04తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 30న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మక్తాల నరసింహ గౌడ్ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచారు. సోమవారం చౌటుప్పల్ కోర్టులో యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా కోఆర్డినేటర్, జిల్లా ప్రధాన కార్యదర్శి, న్యాయవాది మక్తాల నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గార్ల విజయం సాధించిన సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం న్యాయవాదులు కోర్టు సిబ్బందికి, కోర్టుకు వచ్చిన కక్షిదారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మక్తాల నరసింహ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు సుపరిపాలన అందించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం సంతోషదాయకమని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి న్యాయవాదుల తరఫున శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి పాల పరమేష్, న్యాయవాదులు ఎస్ ఆర్ బిక్షపతి,పిట్ల బిక్షమయ్య, ముత్యాల సత్తిరెడ్డి, మంచాల శంకర్, ఎం నరసింహ, శ్రీనివాస్, సత్యనారాయణ, ఏ నాగరాజు, మేడిపల్లి సత్యం, మంచాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# పొన్నం గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు

భీమదేవరపల్లి: వార్త మిర్రర్ ప్రతినిధి 4 డిసెంబర్భీమదేవరపల్లి: హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలువు రాజు అన్నారు సోమవారం నాడు ముల్కనూరులో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని తప్పకుండా అమలు చేస్తామని ఈ సమావేశంలో నాయకులు ఆధార రవి ప్రకాష్ సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ కొత్తపెల్లి గ్రామ అధ్యక్షులు సికె బాబు గ్రామ సర్పంచ్ పొన్నాల హేమలత మధుసూదన్ రెడ్డి మండలం మహేందర్ ఆదర్శ్ చంద్రమౌళి యూత్ అధ్యక్షులు క్రాంతి మిడిదొడ్డి వినయ్ రేణిగుంట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ నీ కలిసిన కోమిరెడ్డి కరంచంద్

మెట్ పల్లి వార్త మిర్రర్ డిసెంబర్, 04: తెలంగాణ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ ఏఐసీసీ సీనియర్ అబ్జర్వర్ పార్లమెంట్ సభ్యులు మురళీధరన్ తో కాంగ్రెస్ పార్టీ యువ నేత సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ భేటి అయ్యారు తెలంగాణలో జరిగిన ఎన్నికల పరిస్థితులపై మురళీధరన్ తో చర్చించడం జరిగింది

## బాలు నాయక్ గెలుపుకు సహకరించిన

# చింతపల్లి మండల ప్రజలకు ధన్యవాదాలు

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం



చింతపల్లి, వార్తమిర్రర్ డిసెంబర్ 4 నవంబర్ 30 వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అభిమానించి అందరి అభిమాన నాయకుడు బాలు నాయక్ కు చింతపల్లి మండలంలో అత్యధికంగా 5000 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీ ఇచ్చిన చింతపల్లి మండల ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం తెలిపారు. అదేవిధంగా చింతపల్లి మండలంలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక గ్రామ పంచాయతీ ఎలక్షన్ లాగా కష్టపడి ప్రతిగడప గడపకు వెళ్లి ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ స్కీములను పరిచయం చేసి ప్రతి గ్రామంలో భారీ మెజార్టీ ఇచ్చి దేవరకొండ నియోజకవర్గంలోనే చింతపల్లి మండలంలో అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు మండల స్థాయి, జిల్లా స్థాయి, గ్రామస్థాయి నాయకులందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన అంగిరేకులు నాగభూషణం.

## నల్గొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు తన పదవికి రాజీనామా



మిర్యాలగూడ డిసెంబర్ 4:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు సోమవారం తన రాజీనామా పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసయశాఖ కమిషనర్, కార్యదర్శి రఘునాథరావుకు పంపించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పదవికి రాజీనామా చేశానని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ రైతుల పక్షాన నిలిచిన పార్టీ అని అభివర్ణించారు. కేసీఆర్ పాలనలో సాగు స్వర్ణయుగంలా సాగిందన్నారు. రైతు బంధు సమితి అధ్యక్షుడు పదవిలో అన్నదాతలకు సేవ చేసే అవకాశం లభించినందుకు ఎంతో గర్వంగా భావిస్తున్నానని చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ రైతుల ప్రయోజనాల కోసం పాటుపడాలన్నారు.



## సైదాపురం డైరీ చైర్మెన్ నుండి ఎమ్మెల్యే గా ఎదిగిన బీర్ల ఐలయ్య

వార్త మిర్రర్ యాదగిరిగుట్ట 4 డిసెంబం ఆలేరు నియోజకవర్గం వర్గం ఎమ్మెల్యే గా గెలుపొందిన బీర్ల ఐలయ్య రాజకీయ ప్రస్థానం తన స్వంత గ్రామంలో మదర్ డైరీ చైర్మన్ గా మొదలైన రాజకీయ జీవితం అంచెలు అంచెలు గా ఎదిగి నీటి సంఘం చైర్మన్ గ్రామ సర్పంచ్ గా యాదగిరిగుట్ట ఎంపీటీసీ గా ఇప్పుడు ఎమ్మెల్యే గా గెలుపొందారు ఆయన మొదటి సారి 1991లో మదర్ డైరీ చైర్మన్ ఎన్నికయ్యారు తరువాత సైదాపురం నీటి సంఘం చైర్మన్ గా 2000సంత్సరం లో ఎన్నికయ్యారు అలాగే జనంలో ప్రజాదరణ సంపాదించి 2006లో సర్పంచ్ గా భారీ మెజారిటీ తో ఎన్నికయ్యారు రాజకీయ పరిణామాలు మారడం తో 2013లో యాదగిరిగుట్ట ఎంపీటీసీ గా యాదగిరిగుట్ట ప్రజలు ఆయన సేవలను గుర్తించి మంచి విజయాన్ని అందిచ్చారు ఇప్పుడు ఆయన కరోనా సమయంలో చేసిన సేవలు ప్రతి గ్రామ సమస్య లను స్వాతహాగా తిరిగి వారి సమస్య లను తీర్చి ఆదుకున్నారు అందుంకు ఆయనను 2023లో ఆలేరు ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపించారాని ఆయన అభిమానులు అన్నారు




# జ్యూట్ బ్యాగుల తయారీ విధానాన్ని పరిశీలించిన ఏం.కె.ఆర్ విద్యార్థులు

దేవరకొండ డిసెంబర్ 04 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణం స్థానిక మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండ కామర్స్ విభాగం కళాశాల ప్రిన్సిపాల్ రవి నాయక్ ఆధ్వర్యంలో బీకాం విద్యార్థినీ విద్యార్థులు అందరికీ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గ్రీన్ మ్యారో జూట్ క్రియేషన్ జూట్ బ్యాగ్ మార్కెటింగ్ కంపెనీ వారు పట్టణంలోని గాంధీ బజార్ లో దేవరకొండ కళాశాల కామర్స్ విభాగదిపతి డాక్టర్ ఎస్.శారదా దేవి, ఎన్.బాల పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రొప్రైటర్ ఉమామహేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సామాజిక బాధ్యతతో కూడిన వ్యాపారం చేయాలన్నారు ఈ పర్యాటనలో విద్యార్థులు బ్యాగ్స్ ఎలా తయారు చేస్తారు ఎటువంటి మెటీరియల్ వాడుతారు వారిని అడిగి తెలుసుకున్నారు. కంపెనీ రిజిస్ట్రేషన్ మార్కెటింగ్ ఎలా చేస్తారో కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఆరిఫా, సురేష్ కుమార్ శివకృష్ణ తదితర అధ్యాపకులతో పాటు కళాశాల విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యేలకు, పెద్దలకు విన్నపం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 04 : రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో చతికిల పడిన కాంగ్రెస్ పార్టీకి శక్తి వంచన లేకుండా రేయి పగలు అహర్నిశలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడి ప్రజా ఆమోదంతో అధికారంలోకి రావడానికి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ దాటి 64 సీట్ల గెలుపుకు కృషి చేసిన టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని ఏకగ్రీవంగా ముఖ్యమంత్రి చేయాలని ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ తరపున ముక్తకంఠంతో కోరుతున్నాము. సీనియర్ ఎమ్మెల్యేలు పెద్దలు సహకరించి మీ పెద్దరికాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెసు పార్టీ నాయకులు విన్నపం చేస్తున్నారు.



# జర్నలిస్టులకు తెలంగాణ కొత్త సర్కార్ గుడ్ న్యూస్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకున్నది. జర్నలిస్టులను సెక్రటేరియట్‌లోకి అనుమతించాలని సూత్రపాయంగా డిసైడ్ చేసింది. ప్రభుత్వం ఏర్పడగానే అధికారికంగా ఉత్తర్వులు వెలువడనున్నాయి. కొత్త సచివాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో మీడియా పాయింట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు జర్నలిస్టు అధ్యయన వేదిక నేతలు వేణుగోపాల్ రెడ్డి, సాదిక్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సచివాయంలో జర్నలిస్టులకు ఎంట్రీ లేదు.బీఆర్కే భవన్‌లో తాత్కాలిక సెక్రటేరియట్ కొనసాగినప్పుడు, ఆ తర్వాత కొత్త సచివాలయంలో ఓపెన్ అయినప్పుడు కూడా ప్రవేశం లేదు. సచివాలయం బయటే ఒక హాల్‌లో మీడియా పాయింట్‌ను ఇచ్చారు. దీంతో చాలా మంది రిపోర్టర్లు తమకు ఎంట్రీ ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని కోరినా లైట్ తీసుకున్నారు. కానీ కాంగ్రెస్ పవర్‌లోకి రాగానే జర్నలిస్టులకు శుభవార్త చెప్పడం గమనార్హం.

## బతుకమ్మ కుంటలో పడి వ్యక్తి మృతి



శంకర్‌పల్లి: డిసెంబర్ 04: (వార్త మిర్రర్ న్యూస్): బతకమ్మ కుంటలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి లోని పర్వేద గ్రామానికి చెందిన కావలి కుమార్ (30) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం గ్రామ శివారులోని బతుకమ్మ కుంట దగ్గర మద్యం సేవించి, కుంటలో ఈత కొట్టడానికి వెళ్లి, ఈత కొడుతూ అక్కడికక్కడే చనిపోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



# జర్నలిస్టు నుంచి సీఎం కుర్చీ దాకా రేవంత్ ప్రస్థానం

## రాష్ట్రానికి ఎప్పుడో ఒకప్పుడు సీఎం అవుతా లిసీఎం పదవి 22 ఏళ్ల కల

## రేవంత్ మాటే మంత్రం బాల్యం నుంచే ఆయనతో ప్రత్యేక శైలి

జాగృతి వార పత్రికలో రిపోర్టర్ లిహైదరాబాద్,వార్త మిర్రర్:తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన విజయాన్ని అందుకుంది.ఈ గెలుపు వెనుక ప్రధానంగా రేవంత్‌రెడ్డి పేరే వినిపిస్తోంది.పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి పార్టీని ముందుండి నడిపించి విజయతీరాలకు చేర్చిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుంది.ఇక ముఖ్యమంత్రి పీఠాన్ని అదిరోహించనున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌తో ఉన్న స్మృతులను స్నేహితులు,శ్రేయోభిలాషులు గుర్తు చేస్తుకుంటున్నారు.తాజాగా జర్నలిస్టుగా పని చేస్తున్న సమయంలో సాటి సహోద్యోగులతో దిగిన ఓ ఫొటో సోషల్ మీడియాలతో తెగ వైరల్ అవుతోంది.మూడు దశాబ్దాల క్రితం జాగృతి అనే వార పత్రికలో రేవంత్ జర్నలిస్టుగా పని చేశారు.ఆ సమయంలో తోటి కొలిగ్స్‌తో దిగిన ఆ నాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకుంటున్నారు.తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇతనే అంటూ ఆ నాటి చిత్రాన్ని పలువురు సోషల్ మీడియాలో పంచుకున్నారు.ప్రస్తుతం అది సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.నెటిజన్లు పలు రకాలుగా ఆసక్తికర ట్వీట్లు చేస్తున్నారు.ప్రస్తుత పీసీసీ చీఫ్,కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జర్నలిస్టు నుంచి సీఎం కుర్చీ దాకా ఆయన ప్రస్థానం ఇలా సాగింది.బాల్యం నుంచే ఆయనదో ప్రత్యేక శైలి.దూకుడు స్వభావం. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పదేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారాన్ని 'హస్త'గతమయ్యేలా చేసిన వ్యక్తి.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే పార్టీని గద్దెనెక్కించిన నేత.ఆయన ప్రతి అడుగూ సంచలనమే.రేవంత్ రాజకీయ ప్రస్థానంలో ప్రతి దశా ఆసక్తికరమే. కింద పడిన ప్రతిసారీ మళ్లీ ఒక మెట్టు పైకి ఎదిగారే తప్ప.ఎన్నడూ కుంగిపోలేదు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన వెంటనే లోక్‌సభ ఎన్నికల్లో గెలవడం.తనను రాజకీయంగా ఇబ్బంది పెట్టిన కేసీఆర్ పతనం కోసమే పనిచేయడం.అనుకున్నది సాధించడం ఆయనకే చెల్లింది.ఈ రాష్ట్రానికి ఎప్పుడో ఒకప్పుడు సీఎం అవుతా అంటూ 22 ఏళ్ల క్రితమే చెప్పిన రేవంత్.అదే లక్ష్యంతో పనిచేశారు.1969 నవంబరు 8న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి దగ్గరలోని కొండారెడ్డిపల్లిలో అనుముల నర్సింహారెడ్డి, రామచంద్రమ్మ దంపతులకు రేవంత్‌రెడ్డి జన్మించారు.ఆయనకు ఏడుగురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు.వీరిది సాధారణ రైతు కుటుంబం. రేవంత్‌కు చిన్ననాటి నుంచే రాజకీయాలంటే ఆసక్తి.ఆరెస్సెసలో చురుగ్గా పనిచేసేవారు.ఏవీ కాలేజీలో డిగ్రీ చదువుతున్న రోజుల్లో ఏబీవీపీలో పనిచేశారు. డిగ్రీ పూర్తయిన తర్వాత కాంగ్రెస్ నేత జైపాల్‌రెడ్డి తమ్ముడి కుమార్తె గీతారెడ్డిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు.అప్పట్లో ఈ పెళ్లి కూడా సంచలనమే.రేవంత్ దంపతులకు ఒక కుమార్తె నైమిషారెడ్డి.తొలుత ప్రింటింగ్ ప్రెస్ నిర్వహించారు.తర్వాత రేవంత్ జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు.రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కూడా విజయవంతంగా నిర్వర్తించారు. 2004లో కొంత కాలం టీఆర్ఎసలో పనిచేసి, కల్వకుర్తి అసెంబ్లీ టికెట్ ఆశించారు.కానీ, దక్కలేదు.దీంతో 2006లో మిడ్జిల్ మండలం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి జడ్పీటీసీ సభ్యుడిగా గెలుపొందారు.స్థానిక సంస్థల కోటాలో మహబూబ్‌నగర్ శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. 2007లో టీడీపీలో చేరారు.2009లో కొడంగల్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లోనూ గెలిచారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2015 మే15న ఆయన ఓటుకు నోటు కేసులో అరెస్టయి జైలుకు వెళ్లారు.ఈ సమయంలోనే ఆయన కేసీఆర్‌కు సవాలు విసిరారు.నా సమయం వచ్చినప్పుడు నీ అంతు చూస్తా అని వ్యాఖ్యానించారు. కూతురి పెళ్లి సమయంలో తనను అరెస్ట్ చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.తర్వాత 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.2018లో కొడంగల్ నుంచి బరిలో నిలిచి ఓడిపోయారు.2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు.2021లో టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.అప్పటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం, కాంగ్రెసను అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పనిచేశారు.మాటే మంత్రము...ప్రజల్ని మంత్రముగ్ధుల్ని చేసేలా ప్రసంగించడంలో రేవంత్ దిట్ట.వేదిక ఏదైనా పక్కన ఎంత పెద్ద నాయకుడున్నా ఆయన ప్రసంగానికి ఫిదా అయిపోవాల్సిందే.ఇదే రేవంత్‌కు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. కాంగ్రెసలో చేరిన అనతి కాలంలోనే పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికవడం కుదేలైన కాంగ్రెసను బీఆర్ఎస్ పార్టీని ఢీకొట్టే స్థాయికి తీసుకెళ్లడం ఆయనకే సాధ్యమైంది.ఈ రాష్ట్రానికి ఎప్పుడో ఒకప్పుడు ముఖ్యమంత్రిని అవుతా అదే నా లక్ష్యం అంటూ చిన్న వయసులోనే రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలను ఆయన స్నేహితులు గుర్తుచేస్తున్నారు.దీన్నిబట్టే ఆయన ఎంత నిష్టగా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారో దాన్ని చేరుకోవడానికి ఎంత పట్టుదలగా పనిచేశారో అర్థం చేసుకోవచ్చు.



## బాలునాయక్ కు విజయం చేకూర్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
## జటావత్ తండ సర్పంచ్ కొర్ర సుశీల లక్ష్మణ్ నాయక్

చింతపల్లి, వార్త మిర్రర్ డిసెంబర్ 4 దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నేనావత్ బాలు నాయక్ కు విజయాన్ని కట్టబెట్టిన ప్రజల తీర్పుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు దేవరకొండ మండలం జటావత్ తండా సర్పంచ్ కొర్ర సుశీల లక్ష్మణ్ నాయక్ తెలిపారు. జటావత్ తండాలో మంచి మెజారిటీ ఇచ్చిన తండావాసులకు ధన్యవాదాలు తెలిపారు. తండాలో గడపగడపకు కాంగ్రెస్ రూపొందించిన ఆరు గ్యారెంటీ స్కీములను, రాహుల్ గాంధీ జూడో యాత్ర ద్వారా తెలంగాణలో ప్రజలకు స్ఫూర్తి నింపిన విషయాన్ని చేరవేయడం వల్ల తండా ప్రజలు బిఆర్ఎస్ వైఫల్యాలను పూర్తిగా అర్థం చేసుకున్న ప్రజలు నేనావత్ బాలునాయక్ కు పట్టంకట్టారని సర్పంచ్ అన్నారు. కాంగ్రెస్ కు ప్రజలు అధికారం అప్పగించడంతో తమపై మరింత బాధ్యత పెరిగిందని సర్పంచ్ కొర్ర సుశీల లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

## మిగ్‌జాం తుఫాన్ ఎఫెక్ట్..
## హైదరాబాద్‌లో కురుస్తున్న వాన

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర తీరప్రాంతం ఆనుకుని నెల్లూరు నుంచి బందరు వైపు సాగుతున్న మిగ్‌జాం తుఫాను మరికొన్ని గంటల్లో తీరం దాటనుంది. బాపట్ల-దివిసీమ మధ్య అది తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో హైదరాబాద్ వ్యాప్తంగా మంగళవారం తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తున్నది. హయత్‌నగర్, వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి, ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, బేగంపేట్, బాలానగర్, కూకట్‌పల్లి, కొండాపూర్, అమీర్‌పేట, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మెహిదీపట్నం, ఖైరతాబాద్, నాంపల్లి, కోఠి, చాంద్రాయణగుట్ట, హిమాయత్‌నగర్, అంబర్‌పేట, మల్కాజిగిరిలో వాన పడుతున్నది.

# జిల్లా పరిషత్ చైర్మన్ పదవి సెంటిమెంట్‌ను మార్చిన టార్చ్ బేరర్ గా బాలు నాయక్

### రాజకీయ చరిత్రలో సరికొత్త
### అధ్యాయనం లిఖించిన ఎమ్మెల్యే బాలునాయక్
### నల్లగొండ జిల్లా రాజకీయనికి
### ముందు తరానికి కొత్త తెరలేపిన బాలు నాయక్



దేవరకొండ డిసెంబర్ 04 వార్త మిర్రర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పడక ముందు జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదు అన్న అపోహ రాజకీయ నాయకులలో నేతలలో పాతుకుపోయిన నిజం. ఆ నిజానికి భిన్నంగా దానికి సరికొత్త చరిత్రను సృష్టించిన దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌సామాన్య వెనుకబడిన గిరిజన కుటుంబం నుండి వచ్చి చిన్నతనం నుండే స్టూడెంట్ యూనియన్ లలో ముఖ్య పాత్రలు పోషిస్తూ అంచలంచెలుగా ఎదుగుతూ మార్కెట్ కమిటీ చైర్మన్,దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా, నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన నేనావత్ బాలు నాయక్ ను తనకు రాజకీయ జీవితం ముగిసిందని నల్లగొండ జిల్లా చైర్పర్సన్ గా చేసిన వారికి రాజకీయంలో మళ్లీ స్థానం లభించాలని విమర్శించిన వారికి దీటుగా చరిత్ర పుటల్లో తనకంటూ ఒక కొత్త చరిత్రను లిఖించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి నేనావత్ బాలు నాయక్.తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గత మూడు దశాబ్దాల సెంటిమెంటుకు దేవరకొండ నియోజకవర్గం ప్రజలు ఇచ్చిన అఖండ మెజారిటీతో జిల్లా పరిషత్ చైర్మన్గా పనిచేసిన నేతలకు కూడా రాజకీయ భవిష్యత్తు ఉంటుందని తన విజయంతో తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త రికార్డును సృష్టించారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మార్పులు కీలక మలుపులు చోటు చేసుకున్న అంశాలు ఎన్నో. తెలంగాణ రాష్ట్రం లో ఆది నుండే కొన్ని సెంటిమెంట్లు ఉన్నాయాలో కొన్ని పదవులను వేధిస్తూనే ఉంటాయి. ఆ పదవిని చేపట్టాలన్న కొందరు రాజకీయ నాయకులు దూరంగా ఉండటమే కాకుండా ఆ పదవి మాకొద్దు అని దండాలు పెట్టి వదిలించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. అలాంటి పదవులలో కీలకమైనది నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కూడా కీలకమైనది. గతంలో జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేసిన వాళ్లలో ఏ ఒక్కరు కూడా రాజకీయ భవిష్యత్తు లేకుండా పోవడం గమనార్హం ఆ పదవి అనంతరం కూడా వారు వారి వారి ప్రాంతాలలో రాజకీయంగా ఓటమిని చాలు చూడటం వారికి రాజకీయాలలో కోలుకోవాలని పరిస్థితి కూడా నెలకొన్న ది. నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన వారు కసిరెడ్డి నారాయణరెడ్డి గీత లక్ష్మమ్మ వేమవరపు ప ప్రసన్న తదితరులకు రాజకీయ భవిష్యత్తు లేకుండా పోయింది ఆ రోజుల్లో జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేస్తున్న ప్రసన్న రోడ్డు ప్రమాదంలో మరణించడం ఆ తర్వాత జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని పనిచేసిన నేతలు కూడా పదవులు చేపట్టకపోవడంతో ఈ సెంటిమెంట్కు బలంగా విమర్శలు వచ్చాయి. రాజకీయాలకు భిన్నంగా వాటిని మార్చే దిశగా ప్రజల అభిప్రాయం మేరకు జిల్లా పరిషత్ చైర్మన్ గా 2014 నుండి 2019 వరకు నేనావత్ బాలునాయక్ పనిచేశారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. నల్లగొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గం ప్రజలు బాలు నాయక్ రాజకీయ జీవితం ముగిసిందని జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేసిన వారికి జీవితంలో రాజకీయ భవిష్యత్తు ఉన్నదన్న నానుడి ఆ ఓటమితో తేటతెల్లమైందని రాజకీయ నాయకులు ఉద్దండులు నిర్ణయించుకున్నారు. 2023 ఎన్నికల్లో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేనావత్ బాలునాయక్ పోటీ చేయడంతో నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులలో లోలోపల ఒక చిన్నపాటి భయం కూడా ఏర్పడింది. ఇదే అతనుగా టిఆర్ఎస్ పార్టీ బాలునాయక్ రాజకీయ భవిష్యత్తు ఏ కోశానా లేదంటూ విస్తృతంగా ప్రచారం చేస్తూ విమర్శించి ఓట్లను దండుకునే ప్రయత్నాలు కూడా చేశారు బాలునాయక్ కు ఓటమి నుండి తప్పించుకోలేడు అనే కోణంలో బీఆర్ఎస్ నేతలు కూడా ఉన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్ కు టార్చ్ బేరర్ గా బాలు నాయక్::::ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి బతుకు తాలూకు ఆలోచన మారుతుంది అంటారు. సినిమా వాళ్లు దాన్ని ట్రెండ్ అంటారు.రాజకీయ నాయకులు దాన్ని తరం అంటారు అని ఏదో ఓ సినిమాలో డైలాగ్ చెప్పినట్టు 2023 వ సంవత్సరంలో ఆ సెంటిమెంటును బాలు నాయక్ మారుస్తూ నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ కు టార్చ్ బేరార్ అయ్యారు.దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ ను జిల్లా పరిషత్ చైర్మన్ గా గెలిచిన నేతలకు ఓటమి తప్పదనే సెంటిమెంట్ కు నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి బాలునాయక్ కు విజయాన్ని అందించారు. జిల్లా పరిషత్ చైర్మన్ సెంటిమెంట్ కు అడ్డుకట్ట వేస్తూ బాలు నాయక్ 30 వేల మెజారిటీతో విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ను 2019 ఎన్నికల్లో 38 వేల మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేను అదే నియోజకవర్గంలో బాలు నాయక్ 30 వేల మెజారిటీతో విజయ దంక మోగించడం దేవరకొండ కాంగ్రెస్ పార్టీ లో ఒకసారి కొత్త అధ్యాయనం లికించబడింది. తన విజయం అనంతరం దేవరకొండకు విచ్చేసిన బాలు నాయక్ ఇంతటి ఘన విజయాన్ని అందించిన దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు తాను రుణపడి ఉంటానని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తను అహర్నిశలు కృషి చేస్తానని ప్రతి ఒక్కరి ఆశీర్వాదం బాల వినాయక పై ఉండాలని ఆ విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రజలకు రాజకీయ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..



# జెయింట్ కిల్లర్!

### కామారెడ్డిలో కేసీఆర్,
### రేవంత్‌రెడ్డిలను ఓడించిన వెంకటరమణారెడ్డి
### నోటు, మద్యం పంచబోనని తీర్మానం
### జెడ్పీ చైర్మన్‌గా మద్యం, ఇసుక మాఫియాపై పోరాటం
### ప్రజా ఉద్యమాల సహకారంతో అనూహ్య విజయం


హైదరాబాద్/ కామారెడ్డి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి పెను సంచలనం సృష్టించారు. కామారెడ్డి నుంచి సీఎం కేసీఆర్ (బీఆర్ఎస్), రేవంత్‌రెడ్డి (కాంగ్రెస్)లను ఓడించి చరిత్ర లిఖించారు. ఒకేసారి ప్రస్తుత సీఎం కేసీఆర్‌ను, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీఎం అవుతారని భావిస్తున్న రేవంత్‌రెడ్డి లను వెంకటరమణారెడ్డి ఓడించడం విశేషం. అయితే ఆయన ప్రత్యర్థులిద్దరూ రెండు చోట్ల నుంచి పోటీచేయడం గమనార్హం. కామారెడ్డితో పాటు పోటీచేసిన గజ్వేల్‌లో కేసీఆ ర్ గెలుపొందారు. కామారెడ్డితో పాటు పోటీచేసిన కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి విజయం సాధించారు. ఎన్నికల పోలింగ్ ముగిశాక కూడా బీజేపీ రాష్ట్ర నాయకత్వంతో ఆయన మాట్లాడిన సందర్భంగా గెలుపుపై ధీమాను వ్యక్తం చేశారు. భారీ అంచనాల మధ్య కేసీ ఆర్, రేవంత్‌రెడ్డిలతో పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో చివరకు అదే విశ్వాసం ఆయనను గెలిపించింది. ఆయనకున్న మంచిపేరే వెంకటరమణారెడ్డిని విజయ తీరానికి చేర్చింది.

వెంకటరమణారెడ్డి 2006లో స్థానిక సంస్థల ఎన్నికల్లో తాడ్వాయి జెడ్పీటీసీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2008లో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి ఎన్నికై 2011 వరకు పనిచేశారు. 2018లో బీజేపీలో చేరిన ఆయన, ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కామారెడ్డి నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. అప్పటినుంచి నియోజక వర్గంలో ప్రజలతో కలిసి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. ప్రజల్లో మంచి పట్టు సాధించడంతో ఈసారి బీజేపీ విడుదల చేసిన తొలి జాబితాలోనే వెంకటరమణారెడ్డి పేరు ప్రకటించారు. వెంకటరమణారెడ్డి జెడ్పీ చైర్మన్‌గా పనిచేసిన కాలంలో మద్యం, ఇసుక మాఫియాపై యుద్ధం చేసి అప్పట్లో వార్తల్లో నిలిచారు. అధికార పార్టీకి చెందిన జెడ్పీ చైర్మన్‌గా ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు వారించినా వెనక్కు తగ్గలేదు. ఒకసారి రాజీనామా పత్రాన్ని విసిరికొట్టి, గన్‌మెన్లు, కారును వదిలివెళ్లిన ఘటన అప్పట్లో సంచలనం రేపింది. అప్పట్లో ఉపాధ్యాయుల, ఉద్యోగుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. 2018లో కామారెడ్డి స్థానంలో బీజేపీ నుంచి పోటీ చేసి ఓటమి చెందిన తరువాత నియోజక వర్గంలో ప్రజాసమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహిస్తూ జనం నోట్లో నాలుకయ్యారు. ఎన్నికల్లో ప్రత్యర్థులు ఎంత ఖర్చు చేస్తున్నా, మద్యం ఎంత పంచుతున్నా వెంకటరమణారెడ్డి మాత్రం వాటికి దూరంగా ఉన్నారు. ఒక సందర్భంలో కార్యకర్తల నుంచి కూడా ఆయన ఇబ్బంది పడ్డారు. ఎన్నికలు దగ్గర పడిన సమయంలో మనం డబ్బులు ఇవ్వకుంటే, మద్యం పంచకుంటే ఇబ్బంది అవుతుందని అనుచరులు ఆయనతో గొడవ పడ్డారు. అయినా ఆయన వెనక్కు తగ్గలేదు. మద్యం పంచడం తనతో కాదని వారికి స్పష్టం చేశారు. దీంతో కార్యకర్తలు కొంత నిరాశ చెందినా, ఊళ్లకు వెళ్లి జనం కాళ్లు మొక్కుతూ ఓట్లు అభ్యర్థించడం విశేషం.



# ఫలితాలపై విస్మయం..

### ముగ్గురు ఎంపీలు సహా కీలక నేతల ఓటమిపై బీజేపీ అధిష్టానం షాక్
### గ్రామీణంలో దక్కిన పట్టు,
### 8 స్థానాల్లో గెలుపుపై హర్షం
### తెలంగాణ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీతో జేపీ నడ్డా, అమిత్ షా సమీక్ష







న్యూఢిల్లీ: తెలంగాణ ఎన్నికల ఫలితాలు బీజేపీ అగ్ర నాయకత్వాన్ని ఆశ్చర్యానికి గురిచేశా యి. పార్టీకి పట్టున్న గ్రేటర్ హైదరాబాద్‌లో పెద్దగా స్థానాలు కైవసం చేసుకోకపోవడం, అంతగా పట్టులేని గ్రామీణంలో సంతృప్తికరమైన ఫలితాలు రాబట్టడం బీజేపీ అధిష్టానాన్ని సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. పార్టీలో కీలక నేతల ఓటమిని అధినాయకత్వం జీర్ణించుకోలేకపోతుంది.

**ఫలితాలపై మోదీ, నడ్డా, అమిత్ షా సమీక్ష**

నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) బీఎల్ సంతోష్ బీజేపీ కేంద్ర కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మూడు రాష్ట్రాలలో పార్టీ విజయం నేపథ్యంలో ఢిల్లీలోని కేంద్ర కార్యాలయంలో అగ్రనేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో పార్టీ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు.. తెలంగాణలో మిశ్రమ ఫలితాలపై ప్రధానంగా చర్చించారు. ఎవరు గెలిచారు? ఎవరు ఓడిపోయారు? అనే దానిపై ఆరా తీశారు.

ముగ్గురు ఎంపీలు సహా పార్టీలో కీలక నేతల ఓటమి అగ్రనేతలను నిరాశపరిచినట్లు తెలిసింది. ఓటమిపాలైన వారిలో ముగ్గురు ఎంపీలు సహా కీలక నేతలు ఉన్నారు. కరీంనగర్ ఎంపీ, మాజీ రాష్ట్ర అ్యధ్యక్షుడు బండి సంజయ్, కోరుట్ల నుంచి పోటీచేసిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, బోథ్ నుంచి పోటీచేసిన ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు, హుజూరాబాద్, గజ్వేల్ స్థానాల నుంచి పోటీ చేసిన చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ ఓటమి పాలవడం బీజేపీ పెద్దలను షాక్‌కు గురిచేసింది. అలాగే.. రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎమ్మెల్యే స్థానమైన అంబర్‌పేట్, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ ఎమ్మెల్యేగా పనిచేసిన ముషీరాబాద్‌లోనూ ఆ పార్టీ ఓటమిని మూటగట్టుకోవడం అధిష్టానం పెద్దలను అవాక్కయ్యేలా చేసింది. మరోవైపు.. రాష్ట్ర వ్యాప్తంగా 8 అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకోవడం, అందులో సీఎం కేసీఆర్ పోటీచేసిన కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థి విజయం, గ్రేటర్ హైదరాబాద్‌లో బలం పుంజుకోవడంతోపాటు, గ్రామీణ ప్రాంతాలలో సైతం పార్టీకి పెరిగిన ఆదరణపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీనిపై రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయి సమీక్ష జరిపే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

**తెలంగాణను సంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం**

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రజల మద్దతుతో తెలంగాణను సంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. ఎన్నికల్లో పార్టీకి మద్దతుగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలంటూ ఆదివారం ఆయన 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. కార్యకర్తలు, పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అవిశ్రాంత పోరాటానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


# చక్కని ఆరోగ్యం



## ఈ పండు తింటే చాలు.. శరీరానికి కావలసిన వేడి అందాల్సిందే?

చలికాలం మొదలయ్యింది. చలికాలం రావడంతో పాటు అనేక రకాల సమస్యలు కూడా మొదలవుతాయి. చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అందుకే వేడి వేడి పదార్థాలు తినడంతో పాటు కొన్ని రకాల పండ్లను కూడా తింటూ ఉండాలి. అటువంటి వాటిలో అత్తి పండు కూడా ఒకటి. అతి పండ్లు శరీరాన్ని త్వరగా వేడి చేస్తాయి. ముఖ్యంగా శీతాకాలంలో అతి పనులు ఆరోగ్యానికి బాగా ఉపయోగపడతాయి. ఇవి శరీరంలో వీటిని పెంచడంతోపాటు మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. అంజీర్‌లో ఫాస్ఫరస్, మెగ్నీషియం, పొటాషియం, కాపర్, విటమిన్ ఎ, మాంగనీస్, మెగ్నీషియం, ఐరన్, రైబోఫ్లావిన్, విటమిన్ బీ6, విటమిన్ కె, నియాసిన్, జింక్ వంటి అనేక రకాల ఖనిజాలు ఉంటాయి. అంతేకాదు ఇది ఫైబర్‌తో కూడిన మంచి డ్రై ఫ్రూట్ అని చెప్పవచ్చు. కాగా ఈ పండ్లు కేవలం శరీరాన్ని వెచ్చగా ఉంచడంతో పాటు ఎన్నో లాభాలను చేకూరుస్తాయి. అత్తిపండ్లలో అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ తో సహా అనేక వ్యాధులను కూడా తగ్గించే గుణాలు ఉన్నాయి. అత్తి పండ్లలో ఉండే చాలా మూలకాలు జీవక్రియను వేగవంతం చేస్తాయి. మెటబాలిజం పెరగడం వల్ల శరీరంలో వేడి ఉత్పత్తి అవుతుంది. ఈ వేడి శరీరాన్ని లోపలి నుండి వెచ్చగా ఉంచుతుంది. అంజీర పండు జలుబు, ఫ్లూ, ఉబ్బసం, దగ్గు, టిబి, జ్వరాన్ని శ్వాసకోశ వ్యాధులు నయం చేస్తాయి. అలాగే ఈ అత్తి పండ్లు గుండెకు మేలు చేస్తాయి. అత్తి పండ్లలో కరిగే ఫైబర్ పెక్టిన్ ఉంటుంది. ఇది రక్తంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్‌ను శరీరం నుండి తొలగిస్తుంది. పెక్టిన్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం కూడా ఉన్నాయి. అందువల్ల అధిక రక్తపోటును కూడా నయం చేస్తుంది. చర్మ సంరక్షణలో అద్భుతంగా పని చేస్తాయి. ఈ అంజీర్ పండ్లను తీసుకోవడం వల్ల చర్మానికి మెరుపు వస్తుంది. అత్తి పండ్లను ముఖంపై అప్లై చేయడం ద్వారా మొటిమలు మాయమై చర్మం మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇవి సంతానోత్పత్తిని పెంచుతాయి. అత్తి పండ్లను తీసుకోవడం వల్ల స్త్రీ పురుషులిద్దరిలో సంతానోత్పత్తి పెరుగుతుంది. ఇది టెస్టోస్టెరాన్ హార్మోన్‌ను పెంచుతుంది. అంజీర పండ్లను పాలలో నానబెట్టి తాగడం వల్ల మేలు జరుగుతుంది.

## థైరాయిడ్ ఉన్నవారు వైట్ రైస్ తినొచ్చా ?



థైరాయిడ్.. శరీరంలో హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్ కారణంగా వచ్చే వ్యాధి ఇది. థైరాయిడ్ ఫలానా వయసు వారికే వస్తుందని, ఫలానా వ్యక్తులకే వస్తుందనేం లేదు. పిల్లల నుంచి పెద్దల వరకూ.. బక్కగా ఉన్నోళ్ల నుంచి లావుగా ఉన్నవారి వరకూ ఎవరికైనా వస్తుంది. థైరాయిడ్ బాధితులు రోజురోజుకూ పెరిగిపోతున్నారు. ఇందులో రెండు రకాల థైరాయిడ్స్ ఉన్నాయి. హైపో, హైపర్. థైరాయిడ్ వల్ల లావుగా అవుతారు.. అలాగే బక్కగా కూడా అవుతారు. థైరాయిడ్ ఉన్నవారు ఖచ్చితమైన డైట్ ను పాటించాలని నిపుణులు చెబుతుంటారు. మరి థైరాయిడ్ ఉన్నవారు అన్నం తినొచ్చా ? తినకూడదా ? తింటే ఏమవుతుంది ? దీని గురించి నిపుణులు ఏం చెప్పారో తెలుసుకుందాం. అన్నంలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయని, షుగర్ స్థాయిలు పెరుగుతాయని చెబుతుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు అన్నం అస్సలు తినకూడదు. వైట్ రైస్ కు బదులుగా బ్రౌన్ రైస్ తినాలి. ఎందుకంటే.. బియ్యంలో ఉండే గ్లూటెన్ అనేది థైరాయిడ్ కు హానికరం. ఇది శరీరంలోని యాంటీ బాడీలను తగ్గించే ప్రొటీన్. థైరాక్సిన్ హార్మోన్ తో సమస్యలను కలిగిస్తుంది. అంతేకాదు.. బియ్యంలో కార్బోహైడ్రేట్లు, కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అన్నం తినడం వల్ల మెటబాలిక్ సింద్రోమ్, థైరాయిడ్, టైప్ 2 డయాబెటీస్ తో పాటు.. స్ట్రోక్ కూడా వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. థైరాయిడ్ ఉన్నవారు అన్నం ఎక్కువగా తింటే బరువు పెరుగుతారట.

రోటీలో ఉండే కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్, పొటాషియం వంటి ఖనిజాలు బియ్యంలో తక్కువగా ఉంటాయి. అలాగే సూక్ష్మపోషకాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు వీలైనంత వరకూ వైట్ రైస్ కు దూరంగా ఉండాలి. ఒకవేళ తినాలనుకుంటే మాత్రం అన్నంలో కూర ఎక్కువగా కలుపుకోవాలి. ఇలా తింటే ప్రొటీన్ ఎక్కువగా అందుతుంది.

## మీరు మద్యం తాగుతున్నారా..?



ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని తెలిసినా కూడా వాటిని తాగడం మాత్రం మానుకోరు. మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని మద్యం సీసాల పైనే రాసి ఉంటారు. ఈ మద్యాన్ని అతిగా సేవించడం వల్ల ఎన్నో రకాల సమస్యలు వస్తాయి అని తెలిసినా కూడా అ మాటలను పెడచెవిన పెట్టేస్తూ ఉంటారు. కొంతమంది ఎప్పుడో ఒకసారి మద్యాన్ని సేవిస్తే మరి కొంతమంది ప్రతి రోజు మద్యాన్ని సేవిస్తూనే ఉంటారు. చుక్క పడినదే రోజు గడవని వారు కూడా చాలామంది ఉన్నారు. అలా మద్యానికి బాగా అడిక్ట్ అయిపోయిన వారు ప్రస్తుత రోజుల్లో చాలా ఎక్కువగానే ఉన్నారు. మద్యం సేవించడం వల్ల లాభాలతో పోల్చుకుంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. అతిగా మద్యం త్రాగడం వలన ప్రేగులు దెబ్బ తినే అవకాశం ఉంటుంది. అహారాన్ని జీర్ణం చేసే శక్తిని కోల్పోతుంది. పోషకాలు, విటమిన్ లను సమర్థవంతంగా గ్రహించకుండా అడ్డుపడవచ్చు. అతిగా మద్యం సేవించడం వలన గ్యాస్, ఉబ్బరం, విరేచనాలు కలిగే అవకాశం ఉంది. అంతేకాకుండా అల్కహాల్ తీసుకోవడం వలన కడుపులోని ఎంజైమ్ లను కూడా చికాకు పెడుతుంది. దీర్ఘకాలిక మంట, అల్సర్ కు దారితీస్తుంది. ఇది అంతర్గత రక్తస్రావానికి దారితీస్తుంది. మద్యపానం ఎక్కువగా చేయడం వలన అధిక రక్తపోటుతో పాటు సహా గుండె సంబంధిత వ్యాధులు కూడా వస్తాయి. రక్తనాళాల్లోని కండరాలను ప్రభావితం చేస్తుంది. దానిని చాలా వరకు దెబ్బతీస్తుంది. అల్కహాల్ తీసుకున్న తర్వాత అది కడుపుపై చెడు ప్రభావాన్ని చూపుతోంది. ఒకేసారి అల్కహాల్ ఎక్కువగా త్రాగడం వలన జీర్ణక్రియ కూడా దెబ్బతింటుంది. అల్కహాల్ వలన మెదడు జ్ఞాపకశక్తి సామర్థ్యం తగ్గుతుంది. అల్కహాల్ మెదడుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మెదడు పనితీరు మందగిస్తుంది. పాదాలు, చేతుల్లో, తిమ్మిరింపు వంటి సమస్యలు జ్ఞాపకశక్తి సమస్యలు వస్తాయి. అల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వలన జీర్ణక్రియకు సహాయపడే ఎంజైమ్ లను, ఈ శరీరం గ్లూకోస్ నియంత్రించడంలో సహాయపడే హార్మోన్లను ఉత్పత్తి చేసే ప్యాంక్రియాస్ లో మంటను కలిగిస్తుంది. ప్యాంక్రియాస్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. అల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వలన పేగుపూత వ్యాధికి కారణం అవుతుంది. ముఖ్యంగా




## వేపాకు అద్భుత ప్రయోజనాలు..

వేపాకు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఎప్పటినుంచో ఈ వేపాకును అయుర్వేదంలో ఔషధాల తయారీలో వినియోగిస్తూనే ఉన్నారు. వేప అకుల నుంచి పువ్వులు, విత్తనాలు, పండ్లు, వేర్లు, బెరడు ఇలా ప్రతి ఒక్కటి వ్యాధుల చికిత్స కోసం, శరీర సౌందర్యానికి ఉపయోగిస్తారు. రోజూ తాజా వేప అకులను నమిలి తినడం వల్ల శరీరానికి అవసరమైన కార్బోహైడ్రేట్లు, ఇనుము, కాల్షియం ప్రోటీన్లు, కొవ్వులు, ఫైబర్ వంటివి పుష్కలంగా లభిస్తాయి. వేప అకులను పరగడుపున తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వేప రసం తాగితే ఇన్‌ఫెక్షన్ల నుంచి మీ శరీరాన్ని కాపాడుకోవచ్చు. అలాగే మధుమేహం ఉన్నవారు నిత్యం వేపాకులను తీసుకోవడం వల్ల షుగర్ కంట్రోల్ లో ఉంటుంది. ఈ వేపాకుల్లో ఉండే పదార్థాలు ఇన్సులిన్ ఉత్పత్తి చేస్తాయి. ప్రతిరోజు వేపాకులను తింటే షుగర్ రాకుండా ఉంటుంది. అలాగే నోట్లో ఉండే సూక్ష్మ క్రిములు కూడా నశిస్తాయి. కాన్సర్ ఉన్నవారికి కూడా వేపాకు ఉపయోగపడుతుంది. ఈ వేపాకులో ఉండే యాంటీ అక్సిడెంట్లు క్యాన్సర్ కణాలను ఎదగకుండా కంట్రోల్ ఉంచుతాయి. అలాగే ఈ అకు శరీరంలోని మృతు కణాలను కూడా తొలగించగలదు. ఈ వేపాకులు మంచి ఔషధం. ఈ అకులు మొటిమల మీద రాస్తే ఈ సమస్య తగ్గిపోతుంది. అలాగే ఈ అకుల రసాన్ని తలకి అప్లై చేసుకుంటే చుండ్రు సమస్య నుంచి మంచి ఉపశమనం పొందవచ్చు. అలాగే ఈ వేపాకుల రసాన్ని శరీరంపై ఉండే దద్దుర్లు ఎలర్జీ దురదలు తగ్గించడానికి కూడా చాలా బాగా ఉపయోగపడుతుంది. అదేవిధంగా తలలో పేలు ఉన్నవారు వేప పేస్ట్ ని అప్లై చేయడం వలన వాటి నుంచి ఉపశమనం కలుగుతుంది. వేప అకులు యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఫంగస్ ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి. కాబట్టి పరగడుపున వేప అకులు తినడం వల్ల హానికారిక బ్యాక్టీరియాతో పోరాడేందుకు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి.

వేప అకులు రక్తాన్ని శుద్ధిచేస్తాయి. రక్తంలోని మలినాలను తొలగించేందుకు పోరాడుతాయి.





# బిజినెస్



## విప్రో కన్స్యూమర్ రూ.250 కోట్ల స్టార్టప్ ఫండ్

విప్రో కన్స్యూమర్ కేర్ వెంచర్స్ స్టార్టప్‌లకు మద్దతును ఇవ్వడానికి మరోమారు ప్రత్యేకంగా ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. రూ.250 కోట్లను తమ వెంచర్ ఫండింగ్‌కు అందిస్తున్నట్లు పేర్కొంది. దీంతో భారత్ సహా ఆగేయాసియాలో వినియోగదారుల స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టడం, మద్దతు ఇవ్వనున్నట్లు పేర్కొంది. వినియోగదారుల అవసరాలను తీర్చే లక్ష్యంతో ఏర్పాటయ్యే వినూత్న సంస్థలలో పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. మైనారిటీ వాటా విధానాన్ని (25 శాతం వరకు) అవలంబిస్తామని తెలిపింది. అవసరమైన విధంగా స్టార్టప్‌లకు సహాయం, వృద్ధి కోసం తమ వ్యూహాన్ని కొనసాగిస్తామని విప్రో కన్స్యూమర్ కేర్ – వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ సమిత్ కేషన్ తెలిపారు. వ్యక్తిగత సంరక్షణ, చర్మ సంరక్షణ, గృహ సంరక్షణ, ఆరోగ్యం, ఆహారం, సువాసనలు, వ్యక్తిగత సంరక్షణ మొదలైన వాటిలో పనిచేసే సంస్థలపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. ఈ సంస్థను నాలుగు సంవత్సరాల క్రితం రూ.200 కోట్ల పెట్టుబడితో ప్రారంభించారు. ఇప్పటి వరకు 10 పెట్టుబడులు పెట్టింది.

## రూ.1000 కోట్ల నిధుల సమీకరణలో ఐఐఎఫ్ఎల్ సమస్తా

బ్యాంకింగేతర విత్త సంస్థ, మైక్రోఫైనాన్స్ కంపెనీ ఐఐఎఫ్ఎల్ సమస్తా రూ.1,000 కోట్ల నిధులను సమీకరించనున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం నాన్ కన్వర్టెడ్ డిబెంచర్ (ఎన్‌సిడి) సెక్యూర్డ్ బాండ్లను జారీ చేయనున్నామని పేర్కొంది. సంస్థ మూలధన అవసరాలు, వ్యాపార విస్తరణ కోసం ఈ నిధులను ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. 60 నెలల కాలపరిమితి కలిగిన బాండ్లపై గరిష్టంగా 10.50 శాతం వడ్డీ అందించనున్నట్లు తెలిపింది. అదే విధంగా 24, 36, 60 నెలల కాలపరిమితితో కూడిన బాండ్లపై నెలసరి లేదా ఏడాదికి ఒక్క సారి వడ్డీ రేటును పొందవచ్చని పేర్కొంది. ఈ ఇష్యూ డిసెంబర్ 4న ప్రారంభమై.. 15న ముగుస్తుందని ఆ సంస్థ తెలిపింది. ఈ బాండ్లను బిఎస్ఇ, ఎన్ఎస్ఇ వేదికలపై లిస్టింగ్ చేయనున్నట్లు పేర్కొంది. రూ.1,000 ముఖ విలువ కలిగిన ఈ బాండ్లను ఒక దరఖాస్తులో కనీసం రూ.10,000 కొనాల్సి ఉంటుంది. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్‌కు 1500 శాఖలు ఉన్నాయని ఆ సంస్థ ఎండి, సిఇఒ వెంకటేష్ ఎన్ తెలిపారు. 2023 సెప్టెంబర్ ముగింపు నాటికి తమ సంస్థ రూ.12,196 కోట్ల ఎయుఎంను కలిగి ఉందన్నారు. 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో సంస్థ రూ.233 కోట్ల లాభాలు నమోదు చేసిందన్నారు.

## గారా శాఖలోని తనఖా బంగారం భద్రం

శ్రీకాకుళం జిల్లా ఎస్‌బిఐ గారా శాఖలోని తనఖా బంగారం బ్యాగుల మాయంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) వివరణ ఇచ్చింది. మాయమైన 86 బ్యాగ్‌ల్లో 26 ఇప్పటికే రికవరీ చేయబడ్డాయని ఎస్‌బిఐ విశాఖపట్నం డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ తెలిపారు. దీనికి సంబంధించి ఖాతాదారులకు ఇప్పటికే సరైన సమాచారం అందించామన్నారు. వారి ప్రయోజనాలను బ్యాంకు చూసుకుంటుందని, ఖాతాదారులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తామని పంకజ్ కుమార్ హామీ ఇచ్చారు. రికవరీ చేసిన 26 బ్యాగ్‌ల్లో అభరణాలు సరిగ్గానే ఉన్నాయని ధృవీకరించబడ్డాయన్నారు. మిగిలిన బ్యాగ్‌ల రికవరీ కోసం ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ 60 బ్యాగులు మినహా గారా బ్రాంచ్‌లో తాకట్టు పెట్టిన మిగతా బంగారు సంచులు సరక్షితంగా ఉన్నాయని అన్నారు. తనఖా రుణాలు చెల్లించి వినియోగదారులు తమ అభరణాలను ఎప్పుడైనా తీసుకు వెళ్లవచ్చన్నారు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. ఖాతాదారులు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఖాతాదారులకు ఎవరికీ నష్టం జరగదని ఆయన హామీ ఇచ్చారు.

## సంచలన రికార్డు నమోదు చేసిన స్టాక్ మార్కెట్లు



వెలువడిన ఫలితాల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ మ్యాజిక్ కారణంగా నాలుగింటిలో మూడు రాష్ట్రాల్లో బీజేపీ భారీ విజయం సాధించడంతో ఇన్వెస్టర్లు కూడా సంతోషిస్తున్నారు. ఎన్నికల ఫలితాల ప్రభావం నేడు స్టాక్ మార్కెట్‌పై కనిపిస్తోంది. బీఎస్ఈ సెన్సెక్స్ దాని మునుపటి ఆల్-టైమ్ గరిష్ట స్థాయి 67927.23 ను అధిగమించి 68,587.82 వద్ద కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. కాగా, ఎన్ఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ నిఫ్టీ 50 కూడా చరిత్ర సృష్టించింది. హిందీ బెల్ట్‌లో కమలం వికసించిన తర్వాత రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో బీజేపీ విజయం, ఛత్తీస్‌గఢ్‌లో ఎగ్జిట్ పోల్స్‌ను ధిక్కరిస్తూ 'మోడీ హామీ' సాగుతున్న తీరు, 2024 ఎన్నికల్లో ఎన్డీఏ గెలిచే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు బలంగా చెబుతున్నారు. సెన్సెక్స్ 954 పాయింట్ల భారీ జంప్‌తో 68435 రికార్డు స్థాయి వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. నిఫ్టీ 334 పాయింట్ల ఫైట్‌తో ఆల్‌టైమ్ హై 20601కి చేరుకుంది. సెన్సెక్స్ స్టాక్స్ అన్నీ గ్రీన్ మార్క్‌లో ఉన్నాయి. ప్రారంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 822 పాయింట్ల లాభంతో 68304 వద్ద ఉంది. కాగా, నిఫ్టీ 242 పాయింట్ల లాభంతో 20510 స్థాయి వద్ద ట్రేడవుతోంది. ఈరోజు నిఫ్టీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్, స్టేట్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ షేర్లు టాప్ గెయినర్స్‌గా ఉండగా, బ్రిటానియా, నెస్లే టాప్ లూజర్‌లుగా ఉన్నాయి.

## జాతీయ రికార్డు సృష్టించిన అదానీ కంపెనీ

భారతదేశ ఆర్థికవ్యవస్థ రోజురోజుకూ పెరుగుతోంది. దేశంలో తయారైన వస్తువుల ఎగుమతులు రెట్టింపవుతున్నాయి. దాంతోపాటు దేశీయ అవసరాలకు విదేశాల నుంచి వస్తున్న దిగుమతులు హెచ్చవుతున్నాయి. ఈ వస్తురవాణా వివిధ మార్గాల్లో జరుగుతోంది. దేశంలో అధికంగా తీరప్రాంతం ఉంది. కాబట్టి ఎక్కువ వస్తువులు జలమార్గంలో పోర్టుల ద్వారా రవాణా చేస్తున్నారు. తాజాగా ముంద్రాలోని అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నవంబర్ నెలకుగాను గరిష్ఠంగా 3,00,000 కంటైనర్‌లను సరఫరా చేశారు. అదానీ పోర్ట్ సెజ్(ఏపీ సెజ్) టెర్మినల్ నవంబర్ 2023లో 97 నౌకల్లో 3,00,431 ట్వెంటీ ఫుట్ ఈక్వాలెంట్ యునిట్(టీఈయూ)లను సరఫరా చేసి జాతీయ రికార్డును సృష్టించింది. మార్చి 2021లో ప్రతిరోజూ దాదాపు 10,000 చొప్పున 2,98,634 టీఈయూలను నెలలో సరఫరా చేసి రికార్డు నెలకొల్పింది. ప్రస్తుతం తన రికార్డును తాజాగా 3 లక్షల కంటైనర్ల సరఫరాతో తనే బద్దలుకొట్టింది. అంతేకాకుండా, ఏపీ సెజ్‌కు చెందిన ధమ్రా, ఎన్నూర్ పోర్టులు కూడా అత్యధిక నెలవారీ వాల్యూమ్‌లను నమోదు చేశాయి. వరుసగా 3.96 ఎంఎంటీ, 65,658 టీఈయూలను సరఫరా చేశాయి.

ఏపీ సెజ్ కార్గో వాల్యూమ్‌లలో 36 ఎంఎంటీతో 42 శాతం పెరుగుదల నమోదు చేసింది. ఏపీ సెజ్ ఈ ఆర్థిక ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు ఎనిమిది నెలల్లో 275 ఎంఎంటీ కార్గోను నిర్వహించాయి. అదానీ పోర్ట్స్ షేర్లు ఈరోజు ప్రారంభంలో 4.45 శాతం పెరిగి రూ.864.40 వద్ద ట్రేడవుతున్నాయి. సెప్టెంబర్ 2023 నాటికి, అదానీ గ్రూప్ సంస్థలో ప్రమోటర్లు 65.53 శాతం వాటాను కలిగి ఉన్నారు.

# సినిమా




## మిమ్మల్ని కూడా వెంటాడుతాయి



సరికొత్త కంటెంట్తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ అందిస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ 'వధువు'. ఈ వెబ్ సిరీస్లో అవికా గోర్, నందు, అలీ రెజా కీలక పాత్రల్లో నటించారు. ఈ వెబ్సిరీస్ను ఎస్వీఎఫ్ బ్యానర్లో శ్రీకాంత్ మొహ్తా, మహేంద్ర సోని నిర్మించారు. పోలూరు కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ సందర్భంగా ఈ వెబ్ సిరీస్ హైలైట్స్, ఇందులో నటించిన అనుభవం గురించి నాయిక అవికా గోర్ మీడియాతో ముచ్చటించారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్లో ఇటీవల 'మాన్షన్ 24' అనే వెబ్ సిరీస్లో నటించాను. అదే టైమ్లో ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పారు. బెంగాలీ సక్సెస్ ఫుల్ వెబ్ సిరీస్ 'ఇందు'ను తెలుగులోకి 'వధువు'గా తీసుకొస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ నా దగ్గరకు వచ్చి నప్పుడు ఎగ్జైట్ అయ్యాను. ఎందుకంటే ఇలాంటి స్క్రిప్ట్లో నేను ఇప్పటిదాకా నటించలేదు. నేను గతంలో చేసిన బబ్లీనెస్ ఉండదు. ఒక యూనిక్ క్యారెక్టర్ దొరికింది. ఈ వెబ్ సిరీస్లో హర్రర్ ఎలిమెంట్స్ ఉంటాయా అని అందరూ అడుగుతున్నారు. ఇందులో హర్రర్ ఎలిమెంట్స్ ఉండవు. థ్రిల్లర్ జోనర్లోనే ఇంట్రె స్టింగ్గా సాగుతుంది. మీరు ట్రైలర్లో చూసినట్లు మిస్టరీ సన్నివేశాలు ఉంటాయి. టీవీలో సీరియల్స్ చేసిన అనుభవం నాకు ఉంది. టీవీ ఆడియెన్స్కు ఎలాంటి కంటెంట్ ఇష్టమో..అది ఇందులో ఉంటుంది. ఇప్పటిదాకా ఓటీటీ చూడకుండా టీవీ కంటెంట్ ఇష్టపడేవారు ఈ సిరీస్ కోసం ఓటీటీకి వస్తారనే నమ్మకం ఉంది. ఆ సెక్షన్ ఆడియెన్స్ను బాగా ఆకర్షించబోతున్నాం. ఈ స్క్రిప్ట్ చెప్పినప్పుడు అందులోని ప్రశ్నలు నాకు ఇంట్రెస్టింగ్గా అనిపించాయి. ఇలా ఎందుకు జరిగింది అనే ఎన్నో ప్రశ్నలు స్క్రిప్ట్లో ఉంటాయి. అవన్నీ ఆడియెన్స్కు కూడా చాలా ఇంట్రెస్టింగ్గా అనిపిస్తాయి. బెంగాలీ ఓరిజినల్ వెబ్ సిరీస్ 'ఇందు'లోని కొన్ని ఎపిసోడ్స్ చూశాను. మొత్తం చూస్తే నేను ఇందులా నా వెర్షన్లో సహజంగా నటించలేనేమో అనిపించింది. ఈ స్క్రిప్ట్లోని సస్పెన్స్ ఆకట్టుకుంటుంది. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ చేసేప్పుడు నాకు పదేళ్ల వయసు. అప్పటికి పెళ్లంటే ఏంటి?, పెళ్లి కూతురు ఎలా ఉండాలి, ఇంట్లో ఎలా వ్యవహరించాలి అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదు. సందేహాలు వస్తే డైరెక్టర్ను అడిగేదాన్ని. ఇప్పుడు ఈ వెబ్ సిరీస్ చేస్తున్నప్పుడు అలాంటి ఇబ్బంది లేదు.

## ఆ హీరోతో ఇంకా సినిమాలు ఎలా వర్కౌట్ అవుతున్నాయి?

ఇండస్ట్రీలో కొందరు హీరోలు ఉంటారు. వాళ్లకు టాలెంట్ గుమ్మడికాయ అంత ఉన్నా కూడా అదృష్టం ఆవగింజంత ఉండదు. అందుకే వరుస ఫ్లాపులు వస్తూనే ఉంటాయి. కానీ అదేం విచిత్రమో వరుస అవకాశాలు కూడా వస్తూనే ఉంటాయి వాళ్లకి. ఈ లిస్టులో అందరికంటే ముందుండే హీరో సంతోశ్ శోభన్. కొన్ని సంవత్సరాలుగా వరుస సినిమాలు చేస్తూనే ఉన్నాడు ఈ హీరో. కానీ థియేటర్లలో చెప్పుకోవడానికి ఒక హిట్టు కూడా లేదు. మారుతితో మంచి రోజులు వచ్చాయి, మేర్లపాక గాంధీతో లైక్ షేర్ సబ్స్క్రైబ్ లాంటి సినిమాలు చేసినా కూడా ఈయన జాతకం మారలేదు. ఏక్ మినీ కథ బాగానే ఆడినా అది థియేటర్ సినిమా కాదు.. కరోనా టైంలో ఓటీటీలో వచ్చింది. వెనకాల ప్రభాస్ అండగా ఉండటంతో సంతోశ్ శోభన్ వైపు దర్శక నిర్మాతలు ఆసక్తి చూపిస్తున్నారు. గత రెండు సంవత్సరాల్లో సంతోశ్ శోభన్ నుంచి దాదాపు అరడజన్ సినిమాలు వచ్చాయి. అందులో ఒక్కటి కూడా విజయం సాధించలేదు.. కానీ అవకాశాలకు మాత్రం కొదవలేదు. ఇప్పుడు కూడా ఆయన చేతిలో మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. అదే మిగిలిన హీరోలకు అర్థం కాని విషయం. ఒక్క ఫ్లాప్ వస్తేనే అవకాశాలు ఇవ్వడానికి నానా తంటాలు పడే ఇండస్ట్రీలో.. సంతోశ్ మాత్రం ఎలా సర్వైవ్ అవుతున్నాడనేది చాలామందికి అర్థం కావడం లేదు. గతంలో ఆది సాయికుమార్, రాజ్ తరుణ్ లాంటి హీరోలు కూడా కొన్ని సంవత్సరాలు ఇలాగే సినిమాలు చేశారు. ఇందులో ఒక చిన్న లాజిక్ ఉంది. వాళ్లకు మార్కెట్ లేకపోయినా కూడా వాళ్లతో సినిమా చేస్తే కనీసం ఐదు కోట్ల వరకు డిజిటల్ శాటిలైట్ వర్కౌట్ అవుతుంది. థియేటర్ నుంచి డబ్బులు రాకపోయినా కూడా నాన్ థియేట్రికల్ రూపంలో వాళ్లకు పెట్టిన పెట్టుబడితో పాటు లాభాలు కూడా వస్తున్నాయి. సంతోశ్ శోభన్ లాంటి హీరోతో సినిమా చేయాలంటే రెండు నుంచి మూడు కోట్లు ఉంటే చాలు. ఒక పెద్ద నిర్మాణ సంస్థ నుంచి ఆ సినిమా వచ్చింది అంటే కచ్చితంగా దాని ప్రీ రిలీజ్ బిజినెస్ బాగానే జరుగుతుంది. అలాగే ఓటీటీ రైట్స్ కూడా బడ్జెట్ కంటే ఎక్కువగా వస్తున్నాయి.



## హీట్ పుట్టిస్తున్న కృతి శెట్టి!

తెలుగు సినీ పరిశ్రమ లోకి ఎంట్రీ ఇచ్చిన అతి తక్కువ కాలం లోనే అద్భుతమైన క్రేజ్ ను సంపాదించుకున్న వారిలో కృతి శెట్టి ఒకరు . ఈ బ్యూటీ ఉప్పెన మూవీ తో తెలుగు తెరకు పరిచయం అయ్యి మొదటి మూవీ తోనే సూపర్ సక్సెస్ ను అందుకుంది. ఇక ఆ తర్వాత నుండి ఈమెకు వరుసగా ఆఫర్ లు తెలుగు పరిశ్రమలో వచ్చాయి . అందులో భాగంగా ఈమె ఉప్పెన సినిమా తర్వాత నటించిన కొన్ని సినిమాలు మంచి విజయాలను అందుకున్నప్పటికీ ఆ తర్వాత నుండి మాత్రం ఈమె నటించిన సినిమాలు వరుసగా బాక్స్ ఆఫీస్ దగ్గర బోల్తా కొడుతూ వస్తున్నాయి. ఇలా ఈమె నటించిన సినిమాలు వరుస గా ఫెయిల్యూర్ అవుతూ రావడంతో ఈమెకు అవకాశాలు కూడా ఇంతకు ముందులా రావడం లేదు . అయినప్పటికీ ఈమె చేతిలో ప్రస్తుతం ఒకటి ... రెండు సినిమాలు ఉన్నాయి. ప్రస్తుతం వాటితో ఈ ముద్దుగుమ్మ బిజీగానే కెరియర్ ను ముందుకు సాగిస్తుంది. అవి కానీ మంచి విజయం సాధించినట్లు అయితే మళ్లీ ఈ నటి క్రేజ్ పుంజుకునే అవకాశాలు ఉన్నాయి. ఇకపోతే సినిమాల్లో వీలు చెప్పినప్పుడల్లా తన అందాలను ఆరబోస్తూ కుర్రకారు ప్రేక్షకులకు సెగలు పుట్టిస్తూ ఉండే ఈ బ్యూటీ సోషల్ మీడియాలో కూడా అప్పుడప్పుడు తన హాట్ అందాలను అరబోసే విధంగా ఉండే ఫోటోలను పోస్ట్ చేస్తూ వస్తుంది. అందులో భాగంగా ఇప్పటికే ఈ బ్యూటీ కి సంబంధించిన అనేక ఫోటోలు వైరల్ కూడా అయ్యాయి. ఇకపోతే తాజాగా కృతి అదిరిపోయే వెరీ హాట్ లుక్ లో ఉన్న టైట్ డ్రెస్ ను వేసుకొని ఉన్న కొన్ని ఫోటోలను తన సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సూపర్ గా వైరల్ అవుతున్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038